RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 307 ఆదివారం 08 - 06 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## దేశంలోనే పొడవైన కేబుల్ రైల్వే ఫ్లై ఓవర్

- 72 కేబుల్స్, 42 భారీ స్తంభాలతో నిర్మాణం
- రూ.372 కోట్లతో రాంచీ నగరంలో అందుబాటులోకి
- రైల్వే లైన్‌పై ఏకంగా 132 మీటర్ల మేర వంతెన నిర్మాణం



దేశంలోనే అత్యంత పొడవైన కేబుల్ ఆధారిత రైల్వే ఫ్లైఓవర్ ఝార?ండ్‌లోని రాంచీలో అందుబాటులోకి వచ్చింది. సిరంటోలీ ఏరియా నుంచి భారత ప్రభుత్వరంగ కంపెనీ మెకాన్ వరకు ఫ్లైఓవర్‌ను నిర్మించారు. అందుకే దీన్ని సిరంటోలీ - మెకాన్ ఫ్లైఓవర్ అని పిలుస్తున్నారు. ఈ వంతెనను ప్రముఖ గిరిజన నాయకుడు కార్తీక్ ఒరాన్‌కు అంకితమిచ్చారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ గురువారం రోజునే (జూన్ 5న) ప్రారంభించిన ఈ కేబుల్స్ ఫ్లైఓవర్ విశేషాలతో ఈటీవీ భారత్ కథనమిది. సిరంటోలీ - మెకాన్ ఫ్లైఓవర్ సాధారణమైంది కాదు. దీనికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. రాంచీ పరిధిలోని రైల్వే లైన్‌పై 132 మీటర్లు పొడవునా కేబుల్స్‌ను దన్నుగా చేసుకొని నిలిచేలా ఈ వంతెనను నిర్మించారు. ఈ కేబుల్స్ ఫ్లైఓవర్ రెండో

- మిగతా 2 లో

## రాజీవ్ స్వగృహ ఆస్తుల అమ్మకానికి ప్రభుత్వం పచ్చజెండా



- రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆస్తుల విక్రయానికి ప్రభుత్వ నిర్ణయం
- ఫ్లాట్లు, టవర్లు, ఖాళీ స్థలాలను దశలవారీగా అమ్మకం
- అభివృద్ధి పనులకు నిధుల సేకరణే ప్రధాన ఉద్దేశం
- ఈ నెల 20 నాటికి విక్రయ నోటిఫికేషన్ జారీకి ఏర్పాట్లు

## డొనాల్డ్ ట్రంప్‌పై సంచలన పోస్టు తొలగించిన ఎలాన్ మస్క్




- అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ తీవ్ర ఆరోపణ
- వివాదాస్పద ఎప్స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందంటూ మస్క్ ట్వీట్
- ఆ తర్వాత పోస్ట్‌ను తొలగించిన మస్క్

## రేవంత్ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధం !

# అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్

- తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఆమోదం
- ఆదివారం రోజున కేబినెట్ విస్తరణ జరిగే సూచనలు
- మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీలో అంతర్గత కసరత్తు వేగవం
- పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ, సీఎం ఇప్పటికే ఇందుకు సంబంధించిన చర్చలు పూర్తి
- కొత్తగా ముగ్గురు లేదా నలుగురికి



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆమోదం తెలిపింది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలో త్వరలోనే కొత్త మంత్రులు చేరే అవకాశం ఉంది. విస్తరణ ప్రక్రియ రేపు జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. విస్తరణ ప్రక్రియ రేపు జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురు నుంచి నలుగురు సభ్యులకు స్థానం కల్పించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీలో అంతర్గత

- మిగతా 2 లో

## హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్ పెట్టేలా కొత్త ప్రణాళిక



- 3 ప్రాంతాల్లో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు
- ఫ్లై ఓవర్ నిర్మాణాలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్
- రూ.360 కోట్లతో మూడు పైవంతెనలు, అండర్‌పాస్ నిర్మాణం
- రసూల్‌పుర, లీలా హెూటల్, ఎన్‌ఎఫ్‌సీఎల్ కూడళ్లలో కట్టడాలు

హైదరాబాద్ నగరంలో వాహన రద్దీతో కిక్కిరిసిపోయే మూడు కూడళ్లకు పరిష్కారం లభించబోతోంది. హెచ్-సిటీ ప్రాజెక్టు కింద రూ.360కోట్లతో మూడు పైవంతెనలు, ఓ అండర్‌పాస్ నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. బంజారాహిల్స్ రోడ్డు నం.3లోని ది లీలా హెూటల్ కూడలి, పంజాగుట్ట నాగార్జున సర్కిల్ (ఎన్‌ఎఫ్‌సీఎల్)లో చేపట్టే పైవంతెనలకు రూ.210 కోట్లు, రసూల్‌పురలోని ఎన్టీఆర్ చౌరస్తాపై బేగంపేట

- మిగతా 2 లో

## హైదరాబాద్‌లో రఫేల్ తయారీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ట్వీట్




- హైదరాబాద్‌లో రఫేల్ యుద్ధ విమాన ఫ్యూజ్‌లాజ్‌ల తయారీ
- ఫ్రాన్స్‌కు చెందిన డసో ఏవియేషన్‌తో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఒప్పందం
- ఫ్రాన్స్ బయట రఫేల్ భాగాల తయారీకి ఇదే తొలి కేంద్రం
- తెలంగాణ విమాన తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం

## పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే

# ఎవరినైనా వదులుకుంటా

- పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై 12న రాష్ట్రవ్యాప్త విజయోత్సవ ర్యాలీలు
- అదే రోజు అమరావతిలో ఎన్డీయే నేతలు, అధికారులతో సీఎం సమీక్ష
- తల్లికి వందనం, అన్నదాత పథకాలు ఈ నెలలోనే, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు
- జూన్ 21న విశాఖలో 5 లక్షల మందితో భారీ యోగా కార్యక్రమం



ఏడాది పాలనపై 12వ తేదీన నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతలకు పిలుపునిచ్చారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ స్థాయిల్లోని పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 12వ తేదీ సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై అమరావతిలో సమీక్షా సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏడాదిలో స్పష్టమైన మార్పు చూపించామని, అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని చంద్రబాబు సూచించారు.వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు: ప్రభుత్వ పనితీరు, పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నానని, ప్రతి సమాచారాన్ని తెప్పించుకుంటున్నానని వివరించారు. బాగా పని చేసిన వారికి ప్రోత్సహిస్తానని, పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటానని హెచ్చరించారు. మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పని చేయాలని, ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యేగా గెలిచాం కదా అని ఎవరైనా ఓవర్ కాన్ఫిడెన్స్?కు పోతే వారికే ఎక్కువ నష్టం జరుగుతుందని తేల్చిచెప్పారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా౦మిగిలిపోకూడదుఅనేది తన ఆలోచన అని అధినేత వెల్లడించారు.గత ప్రభుత్వాన్ని భరించలేకే మనల్ని గెలిపించారు: అధికారంలో ఉన్న మనల్ని ప్రజలు అన్ని రకాలుగా గమనిస్తుంటారు కాబట్టి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని

- మిగతా 2 లో

## జగన్ కు మంత్రి

# లోకేశ్ స్ట్రాంగ్ వార్నింగ్



- వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజం
- మహిళలను, అమరావతిని కించపరిచారని జగన్‌పై లోకేశ్ ఆరోపణ
- మహిళా లోకానికి జగన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలను అవమానించిన వారు చరిత్రలో కలిసిపోవడం ఖాయమని హెచ్చరించారు. జగన్ తన మీడియా సాక్షిగా మహిళలను ఘోరంగా అవమానించారని, ఇది ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. సాక్షి చానల్ లో వచ్చిన చర్చా

- దుకాణాల ద్వారా లబ్ధిదారులకు నిత్యావసరాలు అందించే ప్రక్రియను ప్రారంభించింది ఏపీలోని కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా
- ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరుకులు
- మంత్రి నాదెండ్ల మనోహర్



వాహనాల ద్వారా రేషన్ అందించే ప్రక్రియను నిలిపివేసి ఈనెల నుంచి దుకాణాల ద్వారా లబ్ధిదారులకు నిత్యావసరాలు అందించే ప్రక్రియను ప్రారంభించింది ఏపీలోని కూటమి ప్రభుత్వం.. కేవలం వారం రోజుల వ్యవధిలోనే కోటి మంది తెల్లకార్డు లబ్ధిదారులకు రేషన్ సరుకులను పంపిణీ చేశారు. ఈ వివరాలను రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల,

- మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటా

మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలుముకుందని ధ్వజమెత్తారు. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారని గుర్తు చేశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారని మండిపడ్డారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని అసమర్థ పాలనతో పాతాళానికి తొక్కేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయన్న చంద్రబాబు, గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా ఓట్లువేసి గెలిపించారని స్పష్టం చేశారు.త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు: శాశ్వతంగా ప్రజలు మనతో ఉండేలా చూసుకంటూ మరింత నమ్మకాన్ని కలిగించాలని అభిప్రాయపడ్డారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు చేసి నివేదికలు తెప్పించుకుంటున్నట్లు తెలిపారు. మంచి చేస్తే అభినందించి ప్రోత్సహిస్తానని, అవకాశాలు కల్పిస్తానని, తప్పు చేస్తే మాత్రం దూరం పెడతానని ఇందులో రాజీ లేదనే విషయాన్ని బాగా అర్థం చేసుకోవాలని తేల్చిచెప్పారు. ఏ ఒక్కరి చర్యల వల్ల వ్యవస్థకు నష్టం జరుగుతుంది అంటే అంగీకరించేది లేదని వెల్లడించారు. ఒకరిద్దరి వల్ల అక్కడక్కడా నష్టం కూడా జరుగుతోందని గుర్తు చేశారు. కొన్ని సందర్భాల్లో అడ్మినిస్ట్రేషన్?లో తప్పుల వల్ల, అధికారుల తీరు వల్ల కూడా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. మంత్రులు ఈ విషయంలో మరింత బాధ్యతగా ఉండాలని సూచించారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని హెచ్చరించారు. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తానన్నారు.ఈనెల 12 లేదా 14లోపే తల్లికి వందనం: రాక్షసుల్లా ప్రవర్తిస్తూ ఎవరు ఎంత అడ్డు పడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదని వివరించారు. ఈ నెల 12 లేదా 14వ తేదీలోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 5 లక్షల కోట్ల పెట్టుబడులకు పాలనా అనుమతులు ఇచ్చామని, తద్వారా 4.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదిపై కట్టిన ఏ ఒక్క



ప్రాజెక్టునూ తెలుగుదేశం పార్టీ వ్యతిరేకించలేదని చంద్రబాబు గుర్తు చేశారు. పోలవరం బనకచర్ల అనుసంధానంపై కొందరు సెంటిమెంట్‌ను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ యోగా డే నిర్వహణలో పార్టీ శ్రేణులు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రేవంత్ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధం!... అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్



కసరత్తు వేగవంతమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై సీనియర్ నాయకులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చర్చలు జరిపారు.అధిష్ఠానం నుంచి సూత్రప్రాయంగా అనుమతి లభించడంతో, మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే దానిపై ముఖ్యమంత్రి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధిష్ఠానం ఆమోదం తెలపడంతో ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే హస్తం పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. కేబినెట్ విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంతనాలు సాగిస్తున్నారు. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ, సీఎం ఇప్పటికే ఇందుకు సంబంధించిన చర్చలు పూర్తి చేశారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు, సామాజిక వర్గాల సమీకరణపై చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేబినెట్ విస్తరణ జరగడం ఇదే తొలిసారి.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్ పెట్టేలా కొత్త ప్రణాళిక




ప్రధాన రహదారిని, మినిస్టర్ రోడ్డును కలుపుతూ నిర్మించే పైవంతెనకు రూ.150 కోట్ల ఖర్చును అంచనా వేశారు. భూసేకరణ పూర్తవగానే టెండరు ప్రక్రియను చేపడతామని జీహెచ్ఎంసీ స్పష్టం చేస్తోంది. ఆయా ఫ్లైఓవర్? అందుబాటులోకి వస్తే మూడు ప్రాంతాల్లోని రద్దీ నుంచి వాహనదారులకు విముక్తి లభిస్తుంది.ఎన్ఎఫ్‌సీఎల్ చౌరస్తాలో : బంజారాహిల్స్ రోడ్డు నం.1 నుంచి నాగార్జున సర్కిల్ మీదుగా రోడ్డు నం.3 వైపు వెళ్లే వాహనాల కోసం రెండు లైన్ల పైవంతెన రాబోతుంది. ఈ వంతెన ఉడ్‌ల్యాండ్ ఎదురుగా జలగం వెంగళరావు పార్కు వద్ద మొదలై, సుల్తాన్ ఉల్‌ఉలూమ్ లా కాలేజీ ఎదురుగా ఉన్న ఎఫ్ఓబీ వద్ద ముగుస్తుంది. పొడవు 900మీటర్లు. నిర్మాణ పనుల కోసం 13 ఆస్తులను సేకరించాలని అంచనా.పంజాగుట్ట నుంచి బంజారహిల్స్ రోడ్డు నం.3 మీదుగా శ్రీనగర్‌కాలనీకి రెండు లైన్ల అండర్‌పాస్ రాబోతుంది. ఇది ఆస్కి గేటు ఎదురుగా మొదలై శ్రీనగర్‌కాలనీ రోడ్డుపై కర్ణాటక బ్యాంకు వద్ద ముగుస్తుంది.పొడవు 340 మీటర్లు.కేబీఆర్ పార్కు నుంచి పంజాగుట్ట వైపు లీలా హొటల్ కూడలిలో మూడు లైన్ల పైవంతెన రానుంది. పొడవు 600 మీటర్లు. రెండింటికీ కలిపి 46 ఆస్తులను సేకరించాల్సి ఉంది.బేగంపేట నుంచి మినిస్టర్ రోడ్డుకు : బేగంపేట నుంచి సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డుకు వెళ్లే దారిలో ఎన్టీఆర్ చౌరస్తాలో మెట్రో మార్గం మీదుగా పైవంతెన నిర్మాణం కాబోతుంది. ఈ పైవంతెనకు వై ఆకారంలో మరో పాయను నిర్మిస్తారు. వాహనాలు దాని మీదుగా వెళ్తే పాటిగడ్డ చేరుకోవచ్చు. పైవంతెన పొడవు 740 మీటర్లు. ఇందుకోసం 8 ఆస్తులను సేకరించాల్సి ఉంది. కమిషనర్ ఆర్.వి.కర్ణన్ భూసేకరణపై క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేశారు.

# రాజీవ్ స్వగృహ ఆస్తుల అమ్మకానికి ప్రభుత్వం పచ్చజెండా

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల నిధుల సమీకరణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు, టవర్లు, ఖాళీ స్థలాలను విక్రయించేందుకు సిద్ధమవుతోంది. ఈ ఆస్తులను దశల వారీగా అమ్మకానికి ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 20వ తేదీ నాటికి విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.ఈ విషయంపై గృహనిర్మాణ బోర్డు కమిషనర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మొత్తం 11 ప్రాంతాలలో నిర్మాణం పూర్తయిన, పాక్షికంగా పూర్తయిన అపార్ట్‌మెంట్లు, ఓపెన్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు, హౌసింగ్ బోర్డు పరిధిలోని మరో 4 ప్రాంతాల్లో ఉన్న ఓపెన్ ప్లాట్లు, ఇతర ఖాళీ స్థలాలను కూడా బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఆయన వివరించారు.ప్రభుత్వం చేపట్టనున్న ఈ విక్రయాల ద్వారా ఎలాంటి వివాదాలు లేని, స్పష్టమైన యాజమాన్య హక్కులు కలిగిన ఆస్తులను కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది మంచి అవకాశమని కమిషనర్ గౌతమ్ అభిప్రాయపడ్డారు.

# వారం రోజుల్లోనే కోటి మందికి రేషన్ పంపిణీ

వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడలో మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరుకులు అందించడం గర్వకారణమని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన పౌర సరఫరా విధానంలో భాగంగా జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 29,796 చౌక ధరల దుకాణాల ద్వారా 1,46,21,232 మంది రేషన్ కార్డుదారులకు సరుకుల పంపిణీ ప్రారంభమైంది. ఈ ఏడు రోజుల వ్యవధిలో 1,05,27,767 మంది కార్డుదారులకు రేషన్ అందజేశామని మంత్రి తెలిపారు. అంటే 72 శాతం మందికి రేషన్ సరుకులు అందజేశామన్నారు. అదేవిధంగా 98,77,670 మంది కార్డుదారులకు పంచదార పంపిణీ చేశామని, ఇది 67.56 శాతమని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇప్పటివరకు 11,05,439 మందికి ఈ విధంగా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రేషన్ తీసుకునే కుటుంబాల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తుందన్నారు."ఇంటింటికీ సేవ" లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు లబ్ధిదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తమకు అనుకూల సమయాల్లో రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. రేషన్ షాపుల్లో వినియోగదారుల కోసం మరింత సౌకర్యవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని, గతంలో ఉన్న పాత రేషన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. సరఫరా వ్యవస్థలో పొరపాట్లకు తావు లేకుండా, సేవా దృక్పథంతో డీలర్లు పనిచేయాలని సూచించారు. పారదర్శకంగా, బాధ్యతతో, ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# జగన్ కు మంత్రి నారా లోకేశ్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి



కార్యక్రమంలో ఓ వ్యక్తి అమరావతి మహిళలపై అత్యంత అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంపై నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సోషల్ మీడియాలో నారాలోకేశ్ స్పందిస్తూ, "జగన్ గారూ! మహిళలను ఇంత దారుణంగా మీ మీడియా ద్వారా అవమానించడం సమంజసమేనా? తల్లుల ఆత్మగౌరవాన్ని, అమరావతిని ద్వేషిస్తూ మీరు చేస్తున్న అసత్య ప్రచారం మీ పతనానికి పరాకాష్ఠ. ఆకాశం మీద ఉమ్మేయాలని ప్రయత్నిస్తే అది మీ ముఖం మీదే పడుతుంది. అమరావతిపై విషం చిమ్మాలని చూస్తే, అది తిరిగి మీ తాడేపల్లి ప్యాలెస్‌కే చేరుతుంది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.అమరావతి కచ్చితంగా దేవతలు కొలువైన రాజధాని అని లోకేశ్ పునరుద్ఘాటించారు. "భూములు త్యాగం చేసిన తల్లుల అమరావతి ఇది. మూడు రాజధానుల పేరుతో కుట్రలు చేస్తుంటే, 'జై అమరావతి' అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర స్థలం మన రాజధాని. జగన్ అనే సైతాన్‌ను తరిమికొట్టిన అన్ని మతాల దేవుళ్లు, దేవతలు కొలువైన ప్రాంతంఅమరావతి. కన్నతల్లిని, సొంత చెల్లిని ఇంటి నుంచి పంపించేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, వారి గొప్పతనం ఎలా అర్థమవుతుంది?" అని లోకేశ్ ప్రశ్నించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళల భద్రత, గౌరవం విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తారని లోకేశ్ గుర్తుచేశారు. "మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను వేధించినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే ఆఖరి రోజని మా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు అనేకసార్లు హెచ్చరించారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించడం నేర్పిస్తున్నాం. మహిళల ఆత్మవిశ్వాసం దెబ్బతినేలా మాట్లాడిన వారిని చట్టప్రకారం శిక్షిస్తున్నాం" అని తెలిపారు. అమరావతిపై విషం చిమ్మేందుకు మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గారి బృందాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించబోమని లోకేశ్ స్పష్టం చేశారు.మహిళలను కించపరిచేలా "చీర, గాజులు పెడతాం", "ఆడపిల్లలా ఏడవద్దు", "మేమేమీ గాజులు తొడుక్కోలేదు" వంటి వ్యాఖ్యలు ఎవరు చేసినా కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి గారు తక్షణమే, బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని లోకేశ్ డిమాండ్ చేశారు. "లేకపోతే, రాష్ట్రంలో మహిళలను హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగాన్ని పూర్తిగా నయం చేస్తాం. దేవతల రాజధాని అమరావతి... దెయ్యంలాంటి జగన్‌కు తగిన శాస్తి చేస్తుంది" అంటూ లోకేశ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో రఫేల్ తయారీ.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ట్వీట్

మొదటిపేజీ తరువాయి

భారత రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. ఫ్రాన్స్‌కు చెందిన ప్రఖ్యాత డసో ఏవియేషన్ సంస్థ యొక్క రఫేల్ యుద్ధ విమానాల ప్రధాన భాగాలైన ఫ్యూసిలేజ్‌లు ఇకపై హైదరాబాద్‌లో తయారు కానున్నాయి. ఈ మేరకు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏఎస్ఎల్), డసో ఏవియేషన్ మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి వెల్లడించారు.రఫేల్ యుద్ధ విమానాల తయారీకి సంబంధించి ఫ్రాన్స్ వెలుపల ఇటువంటి అత్యాధునిక విడిభాగాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి. ఈ ఒప్పందం ద్వారా రఫేల్ యుద్ధ విమానాలకు అవసరమైన ఫ్యూసిలేజ్‌లను హైదరాబాద్‌లోని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఉత్పత్తి చేయనుంది. ఈ పరిణామం తెలంగాణలో విమాన తయారీ పరిశ్రమ విస్తరణకు, దేశీయ సంస్థలు తమ తయారీ సామర్థ్యాన్ని మరింత ఉన్నతస్థాయికి తీసుకువెళ్లడానికి దోహదపడుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రపంచ రక్షణ ఉత్పత్తుల సరఫరా వ్యవస్థలో భారత్ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోనుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**రక్షణ ఎగుమతులలో భారత్ ప్రగతి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రక్షణ ఎగుమతులు గణనీయంగా వృద్ధి చెందాయని కిషన్ రెడ్డి తెలిపారు. 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ. 686 కోట్లుగా ఉన్న రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు 2024-25 నాటికి రూ. 23,622 కోట్లకు చేరాయని ఆయన వివరించారు. ప్రస్తుతం భారత్ 80కి పైగా దేశాలకు రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోందని, ఇది దేశానికి గర్వకారణమని అన్నారు.



**దిగుమతుల నుంచి ఎగుమతుల వైపు ప్రస్థానం**

"ఒకప్పుడు మనం దిగుమతి చేసుకునేవాళ్ళం, కానీ ఇప్పుడు మనమే తయారు చేస్తున్నాం, మనమే ఎగుమతి చేస్తున్నాం" అంటూ భారత్ సాధిస్తున్న ప్రగతిని కిషన్ రెడ్డి కొనియాడారు. భారత్ విశ్వసనీయమైన ప్రపంచ రక్షణ ఉత్పత్తి కేంద్రంగా ఎదుగుతోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# డొనాల్డ్ ట్రంప్‌పై సంచలన పోస్టు.. తొలగించిన ఎలాన్ మస్క్

మొదటిపేజీ తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మధ్య గురువారం సోషల్ మీడియా వేదికగా వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ పేరు తెరపైకి రావడం అమెరికా రాజకీయాల్లో కలకలం రేపింది. ఎప్‌స్టీన్ కేసు ఫైల్స్‌లో డొనాల్డ్ ట్రంప్ పేరు ఉందని, అందుకే ఆ ఫైల్స్ ను బయటపెట్టడం లేదని మస్క్ సంచలన ఆరోపణలు చేశారు. అయితే, ఆ పోస్ట్‌ను మస్క్ తొలగించడం గమనార్హం.ఎలాన్ మస్క్ తన 'ఎక్స్' ఖాతాలో, "ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో డొనాల్డ్ ట్రంప్ పేరు ఉంది. అందుకే వాటిని ఇప్పటివరకు బయటపెట్టలేదు. శుభం కలుగుగాక, డీజేటీ!"



అంటూ ట్రంప్‌ను ఉద్దేశించి పోస్ట్ చేశారు. ఇప్పుడు ఈ పోస్ట్‌ను డిలీట్ చేశారు. అంతకుముందు, గురువారం జరిగిన సోషల్ మీడియా పోరులో, "ఈ పోస్ట్‌ను భవిష్యత్తు కోసం గుర్తుపెట్టుకోండి, నిజం బయటకు వస్తుంది" అని కూడా మస్క్ పేర్కొన్నారు.ట్రంప్ "బిగ్ బ్యూటిఫుల్ బిల్" విషయంలో ఆయనతో విభేదించి, ప్రభుత్వ సలహాదారు పదవికి రాజీనామా చేసిన మస్క్, ప్రభుత్వ సామర్థ్య విభాగం (డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ) బాధ్యతల నుంచి తప్పుకుని తన వ్యాపారాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ట్రంప్‌తో ఆయనకు విభేదాలు తలెత్తాయి. "నేను లేకపోతే, ట్రంప్ ఎన్నికల్లో ఓడిపోయేవారు, డెమొక్రాట్లు హౌస్‌ను నియంత్రించేవారు. సెనేట్‌లో రిపబ్లికన్ల బలం 51-49 వరకు ఉండేది" అని మస్క్ పేర్కొన్నారు. ఎలాన్ తనపై విమర్శలు చేయడంపై ట్రంప్ కూడా ఘాటుగానే స్పందించారు.

# దేశంలోనే పొడవైన కేబుల్ రైల్వే ఫ్లై ఓవర్

మొదటిపేజీ తరువాయి

సెక్షన్ 94 మీటర్ల విస్తీర్ణంలో ఉంది. అది రాంచీలోని హర్ము నది - పాత ఓవర్ బ్రిడ్జి ఏరియాల మీదుగా వెళ్తుంది. సిరంటోలీ - మెకాన్ రైల్వే ఫ్లై ఓవర్ రెండో సెక్షన్ మీదుగా వెళ్లేటప్పుడు పరిసర ప్రాంతాలను చూస్తే ప్రయాణికులకు డబుల్ డెక్కర్ రైలు లేదా బస్సులో వెళ్తున్న ఫీలింగ్ కలుగుతుంది. అక్కడి నుంచి ఆ విధంగా పరిసర ప్రాంతాలు కనిపిస్తాయి.ఫ్లైఓవర్ మొత్తంగా 2.34 కి.మీ పొడవునా విస్తరించి ఉంటుంది. రాంచీలోని సిరంటోలీ ఏరియా వద్ద నుంచి రైల్వే లైన్, బ్రిడ్జి మీదుగా ఇది వెళ్తుంది. బ్రిడ్జిని దాటాక రాంచీలోని రాజేంద్ర చౌక్ - గోలంబర్ (దొరంద) వద్ద ఈ ఫ్లై ఓవర్ రెండు వేర్వేరు రోడ్లుగా చీలుతుంది. ఒక రోడ్డు నగరంలోని నేపాల్ హౌస్ వరకు వెళ్తుంది. మరో రోడ్డు రాంచీలోని దొరంద పోస్టాఫీస్, అటవీశాఖ కార్యాలయాలను కనెక్ట్ చేస్తుంది.c

**238 గంటల పాటు రైళ్ల రాకపోకలను నిలిపివేసి!**

హర్ము నదితో పాటు అప్పటికే ఉన్న పాత ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఇబ్బంది కలిగించకుండా పకడ్బందీ ప్లానింగ్‌తో సిరంటోలీ - మెకాన్ రైల్వే ఫ్లై ఓవర్‌ను నిర్మించడానికి ఇంజినీర్లు బాగా శ్రమించారు. వంతెన నిర్మించే ప్రదేశాలకు సమీపంలోని ఇళ్లు, అపార్ట్‌మెంట్‌లకు నష్టం జరగకుండా తీసుకున్న జాగ్రత్త చర్యలు సఫలమయ్యాయి. ఫ్లై ఓవర్ పరిసర ప్రాంతాల్లోని భూగర్భ కేబుల్స్, నీటి సరఫరా పైప్‌లైన్లు దెబ్బతినకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆధునిక యంత్రాలతో పనులు చేయించారు. ఈ క్రమంలో రైల్వేశాఖ, రాంచీ నగరపాలక సంస్థ అధికారులు కలిసికట్టుగా ముందుకుసాగారు. సిరంటోలీ - మెకాన్ రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరిగే క్రమంలో వివిధ దశల్లో మొత్తం 238 గంటల పాటు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. అత్యధికంగా అర్ధరాత్రి వేళల్లోనే రైళ్ల రాకపోకలను ఆపారు. ఆ సమయంలోనే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు.

**నదికి, ఇళ్లకు నష్టం కలిగించకుండా వంతెన నిర్మాణం!**

"సిరంటోలీ - మెకాన్ రైల్వే ఫ్లై ఓవర్‌ను ఆధునిక టెక్నాలజీతో నిర్మించాం. ఇకపై ఇది రాంచీలోనే ఐకానిక్ ప్లేస్‌గా నిలుస్తుంది. ఈ వంతెన రెండో సెక్షన్‌పై ప్రయాణికులకు డబుల్ డెక్కర్ వ్యూ లభిస్తుంది. నగరంలోని హర్ము నదికి కానీ, ప్రజల ఇళ్లకు కానీ నష్టం కలిగించకుండా ఈ ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని పూర్తి చేశాం. రైల్వే శాఖ, రాంచీ నగర పాలక సంస్థ, జార?ండ్ రోడ్డు నిర్మాణ విభాగం కలిసికట్టుగా పనిచేసి



ఈ పనులను విజయవంతంగా పూర్తి చేశాయి.మన దేశంలో ఈవిధంగా కేబుల్స్‌తో నిర్మితమైన అతి పొడవైన రైల్వే ఫ్లై ఓవర్ ఇదే" అని జార?ండ్ రోడ్డు నిర్మాణ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వినోద్ కచ్చప్ ఈటీవీ భారత్‌కు వివరించారు.

**సర్నా స్థల్ అంశంపై నిరసనలు– సీఎం సోరెన్ మాస్టర్ స్ట్రోక్**

ఈ రైల్వే ఫ్లై ఓవర్ ప్రాజెక్టు కోసం రాంచీలోని సర్నా స్థల్ వద్దనున్న ప్రధాన గేట్ వెడల్పును తగ్గించారంటూ పలువురు నిరసనలకు దిగారు. ఈ నిరసనలకు మాజీ మంత్రి గీతాశ్రీ ఒరాన్ సారథ్యం వహించారు. ఈ ఏడాది మార్చి 22న, జూన్ 4న నగరంలో బంద్ నిర్వహించారు. దీనివల్ల రాంచీలో జనజీవితం ప్రభావితమైంది. సర్నా స్థల్ అనేది జార?ండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలలోని గిరిజనులకు పవిత్రమైన ప్రదేశం. గ్రామ దేవతలకు ఆ పవిత్ర ప్రదేశం నెలవు అని వారి నమ్మకం. ఈనేపథ్యంలో జూన్ 5న ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం వేళ సీఎం హేమంత్ సోరెన్ కీలక ప్రకటన చేశారు. నిరసనలకు దిగిన మాజీ మంత్రి గీతాశ్రీ ఒరాన్ తండ్రి కార్తీక్ ఒరాన్ పేరును రైల్వే ఫ్లై ఓవర్‌కు పెడుతున్నట్లు వెల్లడించారు. దీంతో నిరసనలన్నీ ఆగిపోయాయి.

## తునికాకు బోనస్ కోసం అడ్డదారులు!



**కొత్తగూడ తెలంగాణ సేన :** రేంజీ కార్యాలయం పరిధి లోని పూను గొండ్ల యూనిట్, ఓటాయి యూనిట్ కల్లంలో కూలీలు కానివారి పలువురు పేర్లను ఆన్లైన్ నమోదు చేసినట్లు తెలిసింది. ఈ విషయం స్థాని కంగా ప్రచారం జరుగుతోంది. ఇదే తీరులో కొత్తగూడ, గంగారం మండలాల్లోని యూనిట్ల పరిధిలోనూ నమోదు చేస్తున్నారనే ఆరోప ణలున్నాయి. ఇతర కూలీలు సేకరించిన ఆకు, ప్రైవేటుగా కొనుగోలు చేసిన ఆకును నకిలీ కూలీల పేరిట నమోదు చేసి తరలి స్తున్నట్లు సమాచారం.

## పథకాలను విస్మరిస్తున్న ప్రభుత్వం

### –బీజేపీ మండల అధ్య క్షులు కోరి పోతన్న



**ముధోల్: జూన్ 7 తెలంగాణ సేన న్యూస్ :** ఎన్నికల్లో హమీ ఇచ్చిన పథకా లను రాష్ట్ర ప్రభుత్వం విస్మరి స్తుందని బీజేపీ మండల అధ్య క్షులు కోరి పోతన్న అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్ లోని ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆ యన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సీజన్ లో రైతుబంధు నిలిపివేసిందని, ఇప్పటివరకు రైతు బీమా, రైతు బంధు పూర్తి స్థాయిలో అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. హామీలు ఇచ్చిన పథకాల ను నెరవేర్చకుండా అంగన్వాడీ లో ఎగ్ బిర్యానీ , రాజీవ్ యువ వికాస్ అంటూ కాలం వెళ్ళ దీస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమా టలను చెప్పి ప్రజలను మోసం చేస్తుందని పేర్కొన్నారు.ఎన్నిక ల్లో ఇచ్చిన హామీలలో ఏ ఒక్క టి పూర్తిస్థాయి అమలకు నోచుకోలేదని అన్నారు. ఆరు గ్యారెంటీలో అంటూ ఏ పథకాల్లో కూడా న్యాయం చేయలేదని విమర్శించారు.

## ఘనంగా బక్రీద్ పండుగా



**ముధోల్: 07జూన్ తెలంగాణ సేన న్యూస్** :మండల కేంద్రంతో పాటు ఆ యా గ్రామాల్లో శనివారం బక్రీద్ పండుగాను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకుజామున నూ తన వస్త్రాలను ధరించి కుటుం బ సమేతంగా ఈద్గాల వద్దకు వెళ్లారు. దీంతో మత పెద్దలు ఈద్ద ప్రత్యేక ప్రార్థనలను చే యించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ మతసామరస్యానికి సోదర భావానికి ప్రతీక బక్రీద్ పండగ అని అన్నారు.ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని మితా యిలు తినిపించి శుభాకాంక్ష లు తెలిపారు. బక్రీద్ సందర్భం గా ఈద్గాల వద్ద ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జర గకుండా ముధోల్ సీఐ మల్లేశ్, ఎస్ఐ బిట్ల పెర్సిస్ పోలీసు సిబ్బందిచే గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా మోహన్నగారి రాజు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్న గారి రాజు పూజిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం వారి స్వగృహంలో వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆధ్వర్యంలో మోహన్నగారి రాజు పూజిత దంపతులకు శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొని గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరు సత్యనారాయణ మాట్లాడుతూ మోహన్నగారి రాజుకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని, రాజకీయ వ్యాపార రంగంలో రాణిస్తూ సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మోహన గారి రాజు పూజిత దంపతులకు ముక్కోటి దేవతల అనుగ్రహం కలకాలం ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సారిక శ్రీనివాస్ రెడ్డి, కప్ప భాస్కర్ ,అరుణ్,వాసవి క్లబ్ సభ్యులు గంగిశెట్టి వెంకటేశం, సిద్ధి నవీన్, సిరిపురం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ కాశీనాథ్‌కు వినతిపత్రం అందజేత..



**భైంసా, జూన్ 07 (తెలంగాణ సేన న్యూస్):** కుబీర్ మండలం అంతర్నీ గ్రామంలో స్కూల్ బిల్డింగ్ కూలి నలుగురు విద్యార్థులు గాయపడ్డారు. విద్యార్థులకు మంచి చికిత్స, వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించాలని. ఎన్ హెచ్ ఆర్ సి తరపున భైంసా ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్కు కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నపిల్లల వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగింది కావున ఏని సార్లు విన్నవించిన పట్టించుకోకపోవడంతో ఇంత ఇంత ఘోరం జరిగిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి మెరుగైన వైద్యం అందించి పిల్లలకు న్యాయం చేయాలని అన్నారు. ఎన్ హెచ్ ఆర్ సి కన్వీనర్ సరస్వతి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ధోతి కట్టించుట కార్యక్రమంలో పాల్గొన్న

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట పట్టణానికి చెందిన 2వ వార్డు కమలాపురంలో నేడు లోడే రాజు-నాగమణి దంపతుల కుమారులు లోడే కౌశిక్-లోకేష్ గార్ల ధోతి కట్టించుట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, 2వ వార్డు ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, %×చీఖజ% నర్సంపేట పట్టణ అధ్యక్షులు కంచు రవి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, జన్ను మురళీ, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, 3వ వార్డు అధ్యక్షులు కోరే సాంబయ్య, పూజారి సారంగం గౌడ్, వేల్పుల కృష్ణ, అల్లంశెట్టి సోమయ్య, గాదగోని వీర సోమయ్య, లోడే పెద్దరాజు, వింతల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయండి

### రైతు సురేష్



**తెలంగాణ సేన :** అధికార పార్టీ అండతో తమ భూమిని కబ్జా చేసి మమ్మల్ని మానసిక వేదనకు గురి చేస్తున్నాడు అంటూ ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగాటం గ్రామానికి చెందిన రైతు సురేష్ మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి పుదురి నర్సింలు అదే గ్రామానికి చెందిన తోకల దయానంద రెడ్డి వద్ద పిడిచెడు గ్రామ శివారులో సర్వే నంబర్193, 195 , 18గుంటలు, సర్వే నంబర్194 లో 4 ఎకరాలు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. మా గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు, అధికార పార్టీ అండ చూసుకొని మాపై దాడులు చేస్తూ మమ్మల్ని చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసామని, కోర్ట్ ఇంజక్షన్ ఆర్డర్ వచ్చిందని,కోర్ట్ ఇంజెక్షన్ ఆర్డర్ ను ధిక్కరించితమ భూమిలో కడిలు పాతరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కల్పించుకొని మాకు తగిన న్యాయం చేయాలని, తమని భయభ్రాంతులకు గురి చేసిన వారిని శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చదువు విలువ-విజయ సూత్రం

### సీనియర్ పాత్రికేయుడు ఈర్ల గణేష్ లోకేశ్వరం



**లోకేశ్వరం, జూన్ 07(తెలంగాణ సేన న్యూస్):** సమాజంలో పుట్టిన ప్రతీవ్యక్తికి జీవితంలో చదువులు,పరీక్షలు, ఉద్యోగాల వేటలు, ప్రేమలు, డబ్బు ఇవన్నీ ప్రధానాంశాలు,ఈ అంశాలలో ప్రతీ వానికి చాలా ఇంపార్టెన్స్ ఇవ్వాల్సిన అవసరం చాలావుంది.క్షర లేనిది అక్షరం. అంటే అక్షరానికి నాశనం లేదు. ఎలాగైతే నీటిలోకి విసిరిన రాయి ఎంత చిన్నదైనా అలలు రేపుతుందో, అలాగే మనం చదివిన ప్రతి అక్షరం మన ఆలోచనలపై ప్రభావం చూపిస్తుంది. చదివిన వెంటనే ప్రభావం కనబడకపోవచ్చు.కాని ఎప్పటికైనా సరే ఫలితం కన్పిస్తుంది.కష్టం ఎప్పుడూ కూడా వృథా కాదు.ఈ ప్రపంచంలో అధిక ధనవంతులు ఎవరయ్యా అంటే అధిక జ్ఞానం కలిగిన వారే అధిక ధనవంతులు. ఎందుకంటే జ్ఞాన సంపదకు మించిన సంపద ఈ ప్రపంచంలో మరొకటి లేదు. డబ్బు సంపాదన కంటే జ్ఞాన సంపాదన చాలా అవసరం. ఎందుకంటే ప్రస్తుత ప్రపంచంలో మారిన టెక్నాలజీని బట్టి చూస్తుంటే జ్ఞానం సంపాదించటం అనేది ఒక అవసరంగా మారిపోయింది.అధిక జ్ఞానవంతులకు సమాజం విలువనిస్తుంది.జ్ఞానం అనేది మనకు చదవడం ద్వారావస్తుంది.చదవటం ద్వారా మనం చాలా విషయాలను నేర్చుకోవచ్చు. చదవడం ద్వారా మనకు సమాజంలో విలువ పెరుగుతుంది.కొన్ని కొన్ని సార్లు మనం ఉన్నతమైన ఆలోచనలున్న పుస్తకాలు చదవటం ద్వారా మనకు ఉన్నతమైన ఆలోచనలు కలుగుతాయి.ఉన్నతమైన ఆలోచనలు కలగటం ద్వారా ఉన్నతమైన క్రియలు చేయటం జరుగుతుంది.ఉన్నతమైన క్రియల ద్వారా మనం ఉన్నతమైన మనుష్యులుగా తీర్చిదిద్దబడతాము. ఒక ఐడియా ఒక జీవితాన్నే మార్చేస్తుంది. అలాగే ఒక ఉన్నతమైన ఆలోచన ఒక వ్యక్తిని ఉత్తముడు, ఉన్నతుడుగా తయారు చేస్తుంది. గొప్ప ఆలోచనలు చేసినవాడే గొప్పవాడుగా మారగలుగుతాడు. మన ఆలోచనలు మన వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తాయి. డబ్బును సంపాదించడం చాలా సులభం. అది ఎలాగైనా, ఎన్ని రకాలుగానైనా సంపాదించవచ్చు.కాని జ్ఞానం ద్వారా విలువను సంపాదించటం అనేది ఒక్క చదువు వల్లే సాధ్యమవుతుంది.. విజయసాధన అనేది ఒక యాత్రలాంటిది.మనం చేసే విజయసాధన అనే యాత్రలో కొన్ని ప్రధాన కార్యాలు చేయవలసి వుంటుంది.మనం ఒక యాత్రకు వెళ్ళాలంటే ముందుగా మనం కొన్ని ప్రణాళికలను ఏర్పాటు చేసుకుంటాము.దాని ప్రకారం యాత్రను సాగిస్తాం. విజయసాధన అనే యాత్రకు కూడా ముందుగా కొన్ని ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలి.వాటి ప్రకారం మనం యాత్రను కొనసాగించాలి. విజయ సాధనకు ముందుగా అవసరమైనది సమయపాలన,సమయాన్ని సరిగా విని యోగించుకున్నట్లయితే మనం విజయసాధన అనే యాత్రకు దగ్గరలో వున్నట్లే అవుతుంది. మనకు ఈ యాత్రలో నిరుత్సాహం అనేది వుండకూడదు.మనం మనకు కావాల్సిన దానికోసం (అంటే మనం సాధించాలనుకున్న దానికోసం) 100% ప్రయత్నించి నప్పుడు అది మనకు దక్కకపోతే దాని గురించి,మనంబాధపడనవసరం లేదు. ఎందుకంటే మనం 100% ప్రయత్నించినా అది మనకు దక్కలేదంటే అంతా మన మంచికే అనుకోవాలి. ఎందుకంటే అంతకంటే మంచి అవకాశం వస్తుందన్న పాజిటివ్ దృక్పథం కలిగి వుండాలి, అప్పుడే మనం జీవితంలో విజయం అనేది సాధించగలుగుతాం. కొన్నికొన్నిసార్లు మనకువచ్చిన అవకాశాన్ని కూడా మనకు తెలియకుండానే. జారవిడుచుకుంటాం. ఉదా: మనం దేవుని కోసం నైవేద్యం వండిపెడతాం.మనం తినకుండానే ముందుగా దేవునికోసం పెడతాం.దేవుడు తిన్నాక మనం తించామని అనుకుంటాం.కాని ఈటోపు ఒక కుక్కవచ్చి దానిని తీసుకునిపోతుంది.మనం వెళ్ళి ఆ కుక్కను తన్ని తరిమేస్తాం.అయ్యో దేవుడు తినాల్సింది కుక్క తినేసిందే అనే బాధపడతాం.కాని దేవుడే ఆ కుక్క రూపంలో వచ్చి ప్రసాదాన్ని తిన్నాడని మనం ఆలోచించం.ఈ రకంగా కొన్ని కొన్నిసార్లు మనకు వచ్చిన అవకాశాన్ని మనం తెలియకుండానే మిస్ చేసుకుంటాం. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.సద్వినియోగం. చేసుకునే సమయంలో సమస్యలు వచ్చినప్పుడు వాటిని అవకాశాలుగా మార్చుకొని సరైన దృక్పథంతో మన యాత్రను ముందుకు సాగించాలి. మనం మనం సాధించాలనుకున్న దానికోసం 100% కృషి చేయకుండా అది మనకు సొంతమవుతుందనే ఆలోచన వుండకూడదు. 100% ట్రై చేయాలి. చేసిన తరువాత దానిమీద మనం ఆశలను పెంచుకోవచ్చు. ఈ విధంగా విజయ సాధన అనే యాత్రలో ఈ విషయాలను మనం జాగ్రత్తగా అమలుపరిచినట్లయితే విజయం మన సొంతమవుతుంది.

## సమాజాన్ని తిరోగమనం వైపు తీసుకువెళుతున్న మోడీ

### శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### ప్రపంచ దేశాల రాజ్యాంగాల కు అంబేద్కర్ స్ఫూర్తి

### జూన్ 9 ,10 ,11 తేదీలలో యాదగిరిగుట్ట లో జరుగు సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 7 :** ఆధునిక కాలం లో సమాజాన్ని తిరోగమనం వైపు తీసుకు వెళుతున్న కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణంలో సుందరయ్య భవన్ లో జరిగిన సదస్సులో ప్రసంగించారు. సందర్భంగా మాట్లాడుతూ, జూన్ 9, 10, 11 తేదీలలో( సోమా ,మంగళ, బుధవారం) రోజులలో యాదగిరిగుట్టలో జరుగు జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. పట్టణంలోని వివిధ వార్డులలో పట్టణ కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులకు శిక్షణ తరగతుల విషయమై పార్టీ నాయకులను సమావేశ పరిచినట్లు తెలిపారు . ప్రపంచంలో ఎన్నో దేశాల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగాన్ని ఆధారంగా తీసుకొని తమ రాజ్యాంగాన్ని రూపకల్పన చేసుకుంటున్నారు అని అన్నారు. మన రాజ్యాంగం మతోన్మాద శక్తులకు, ఆర్ఎస్ఎస్ ,బజరంగ్దళ్ హిందూ వాహిని చెప్పినట్లుగా మోడీ వారికి భయపడి నడుచుకుంటున్నారు అని విమర్శించారు. మతోన్మాదుల రాజ్యాంగాన్ని తీసుకురావాలని కలలు కంటున్న మోడీ,ప్రజలకు మోసపూరితమైన విషయాలు బోధించి మతాల వైపు తీసుకెళ్లి వ్యవస్థను పక్కదారి పట్టిస్తున్నారు అని ఆరోపించారు.కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు త్యాగాలకు పోరాటాల నిర్మాతల పై చరిత్రను గుర్తుచేస్తూ దేశంలో దోపిడి శక్తులను నిరంతరం వ్యతిరేకిస్తూ ప్రజా సమస్యలపై ప్రజల కోసం ప్రజలు సాగించుకోవాలని,హక్కుల కోసం పోరాటాలు చేయాలని, అడ్డంకులను అధిగమిస్తూ పార్టీని కార్యకర్తలను బలోపేతం చేసే విధంగా మిలిటెంట్ పోరాటాలకు పిలుపునివ్వడం ఇచ్చారు. స్థానిక ఎన్నికలకు సూచనలు చేయడానికి మన పార్టీ చరిత్రను తెలియజేయడానికి కార్యకర్తలను ఉత్తేజ నింపారు.జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ,పట్టణ కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య ,వనం రాజు, కల్లూరి నాగమణి, కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాతర్ పల్లిలో బిజెపి సంకల్ప సభ కార్యక్రమం



**తెలంగాణ సేన :** బీజేపీ పిలుపు మేరకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మరియు జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్యక్షతన బిజెపి మండల సంకల్ప సభ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర నాయకులు ఏల్లు రాంరెడ్డి, ఏర్పుల వెంకటరమణ ,ఉప్పల మధుసుధన్ ,మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలను గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుంది అన్ని దానికి అనుగుణంగా మండలం లో ప్రతి బూతు స్థాయి వరకు మోడీ గారి కార్యక్రమాలను పథకాలను తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో సూచన చేయడం జరిగింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. వికసిద్భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు, మరియు ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది అని, ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం ప్రధానమంత్రికి అభినందనలు తెలుపుతుంది అని అన్నారు, అదేవిధంగా ఆపరేషన్ సీందూర్ మరియు చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, బారు చంద్రయ్య,భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, ఇప్ప స్వామి,రామకంత్ ,మహేష్ చారి మరియు గ్రామ బుతు అధ్యక్షులు బాసు రాజు కార్యక్రమ కన్వీనర్లు బారు అరవింద్, శ్రీకాంత్ గౌడ్ మండల నాయకులు అనిల్,రాజు, వినోద్, శివప్రసాద్ , స్వామి, లక్ష్మణ్, చందు,శ్యాం కుమార్, లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, చందు,నగేష్, అరవింద్ రెడ్డి మరియు మండల ముఖ్య నాయకులు గ్రామ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటడం జరిగిందిద.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఇల్లెందుల శ్రీనివాస్ దంపతులు



శ్రీవారి సన్నిధిలో శ్రీనివాస్ దంపతులు

**తెలంగాణ సేన :** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఇల్లెందుల శ్రీనివాస్ అన్నారు,సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులు అయ్యప్ప ట్రేడర్స్ అధినేత ఇల్లెందుల శ్రీనివాస్ దంపతులు శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం లో స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి రైతులు సుభిక్షంగా ఉండాలని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు,అందరూ బాగుండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.

## వైభవంగా స్వర్ణ గిరుషుడి నిత్య కళ్యాణ మహోత్సవం



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 7 :** వైభవంగా స్వర్ణగిరి వెంకటేశ్వరుడి నిత్య కళ్యాణ మహోత్సవం కన్నుల పండగగా నిర్వహించారు. భువనగిరి లోని స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో శనివారం విశ్వేశ్వరుడైన వెంకటేశ్వర స్వామి పట్టు, పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి, అర్చక స్వాములు నిత్య కళ్యాణ మహోత్సవాన్ని వైభవోత్సవం గా మండపంలో వేద పండితుల మంత్రోచ్ఛరణములతో ,మంగళ ధ్వనుల వాయిద్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు .కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్త జనులు ఆనంద పరవశులయ్యారు. ఆది మధ్యంతరహితుడై న స్వామివారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ, భక్త జనులు గోవింద నామ స్మరణములతో మేళ తాళ మృదంగా మంగళ వాయిద్యల మధ్యన తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతులు మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చాడు .అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛరణములతో స్వామివారిని అర్చించి కర్పూర మంగళ హారతులు సమర్పించారు .భక్తజనులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.

## మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కి స్వాగతం పలికిన వాషింగ్టన్ తెలుగు అసోసియేషన్ వారు




నర్సంపేట తెలంగాణ సేన : అమెరికా పర్యటనలో భాగంగా సియాటిల్‌లోని వాటా మరియు వాట్జి రెండు తెలంగాణా సంస్థలు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కి మరియు మాజీ మంత్రులు గుటకండ్ల జగదీష్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి, చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్, పరకాల మాజీ శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి మరియు తెలంగాణ మరియు తెలంగాణ %దీ=ూ% ప్రతినిధులకు సియాటిల్, వాషింగ్టన్‌కు ఘన స్వాగతం పలికారు....

# ఉపాధి హామీ చట్టం పరి రక్షణ

## కార్మిక సమస్యల పరిష్కారం కై రేపు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### తె. వ్య. కా సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా



**భువనగిరి ప్రతినిధి తెలంగాణ సేన న్యూస్ జూన్ 7 :** ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు.శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కై జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కమిషనర్ కార్యాలయం ముందు జూన్ 9 న చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలన్నారు.

సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ రూ .600 చెల్లించాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని విమర్శించారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉంది అన్నారు. మున్సిపల్ పట్టణాల్లో, నగర పంచాయతీలలో ఉపాధి హామీ పనులను కల్పించాలని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, ఉపాధి హామీ కార్మికులకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి పనిముట్లు ఇవ్వాలని పని ప్రదేశంలో కార్మికులకు త్రాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుంచి అందించాలని కోరారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలి, ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ల ను భర్తీ చేయాలని పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్ లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డుతో లింక్, ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని, చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, ఫీల్డ్ అసిస్టెంతో ల ను పర్మినెంట్ చేసి నెలకు రూ. 25 వేల ఇవ్వాలని, వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని, అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ సూచించారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని, పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే రూ 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలనే డిమాండ్ ల తో నిర్వహిస్తున్న మహా ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం....

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య.

**నర్సంపేట తెలంగాణ సేన :** సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య అన్నారు. సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు రెండో రోజు పట్టణంలోని గ్రీన్ రిసార్ట్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి సీ హెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గం అని అన్నారు. కేంద్రం లోని మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు మతాల మధ్య చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగిస్తున్నదని, దేశంలో ప్రజల ప్రజాస్వామిక హక్కులు కాలరాసి నియంతృత్వ పాలన తీసుక రావడానికి బిజెపి నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తుందని , ప్రధానంగా రైతు రుణమాఫీ, రాజీవ్ యువ వికాసం, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అమలు చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏం తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వారు అన్నారు. హిందువుల పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారని విమర్శించారు. నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకీ రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని




వారు ధ్వజమెత్తారు. హామీల అమలుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, నలిగంటి రత్నమాల సింగారపు బాబు,భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి ముంజాల సాయిలు ఆరూరి కుమార్, హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య, ఎండి బషీర్, వి దుర్గయ్య, యారా ప్రశాంత్, పట్టణ కమిటీ సభ్యులు మండల, ఏరియా కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

# పసుపును ఉపయోగించి ఏయే వ్యాధులను ఎలా నయం చేసుకోవాలంటే..? ఈ చిట్కాలను పాటించండి..!



పసుపు.. దీన్నే గోల్డెన్ స్పైస్ అని కూడా అంటారు. భారతీయులు ఎంతో కాలం నుంచి పసుపును తమ వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నారు. పసుపును పోషకాలకు గనిగా చెబుతారు. ఆయుర్వేదంలోనూ దీనికి ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. పసుపులో ఉండే కర్క్యుమిన్ అనే సమ్మేళనం యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది. ఇది అనేక అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. అయితే పసుపు వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని అందరికీ తెలుసు. కానీ ఏ వ్యాధిని తగ్గించుకునేందుకు దీన్ని ఎలా వాడాలో చాలా మందికి తెలియదు. అందులో భాగంగానే పసుపును ఎలా ఉపయోగిస్తే ఏం ఫలితం కలుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**శ్వాసకోశ సమస్యలకు..**

ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో పావు టీస్పూన్ పసుపును, అంతే మోతాదులో నల్ల మిరియాల పొడి, కాస్త అల్లం రసం, దాల్చిన చెక్క పొడి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రాత్రి నిద్రకు ముందు తాగాలి. ఇలా చేస్తుంటే రోగ నిరోధక శక్తి పెరగడమే కాదు గొంతు సమస్యలు తగ్గిపోతాయి. గొంతులో గరగర, నొప్పి, మంట, దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తగ్గిపోతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట సరిగ్గా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. పసుపుతో టీ తయారు చేసి కూడా తాగవచ్చు. నీటిలో కొద్దిగా పసుపు, అల్లం ముక్క, మిరియాల పొడి వేసి మరిగించాలి. అనంతరం దాన్ని వడకట్టి అందులో కొద్దిగా తేనె, నిమ్మరసం కలిపితే చాలు, పసుపు టీ రెడీ అవుతుంది. దీన్ని తాగుతున్నా కూడా పైన చెప్పిన విధంగా ప్రయోజనాలను పొందవచ్చు.

**జీర్ణ సమస్యలకు..**

ఒక టీస్పూన్ పసుపును, 1 టేబుల్ స్పూన్ తేనెను కలిపి ఈ మిశ్రమాన్ని రోజుకు 2 నుంచి 3 సార్లు తీసుకోవాలి. అందులో వీలుంటే కాస్త నల్ల మిరియాల పొడిని సైతం కలపాలి. దీంతో ఆ పదార్థాల్లో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఈ మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు తగ్గిపోతాయి. జీర్ణ సమస్యలు ఉన్నవారు పసుపును గోరు వెచ్చని నీటిలో కలిపి భోజనానికి 30 నిమిషాల ముందు తీసుకోవాలి. దీంతో కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకం సైతం తగ్గుతుంది. ఇక పసుపును ఉపయోగించి గాయాలు, పుండ్లను కూడా త్వరగా మానేలా చేయవచ్చు. ఇందుకు గాను కొద్దిగా పసుపును తీసుకుని అందులో నీరు కలిపి మెత్తని పేస్ట్‌లా చేయాలి. దీన్ని నేరుగా అప్లై చేయాలి. తరువాత కట్టు కట్టాలి. లేదా బ్యాండేజ్ వేయాలి. ఇలా చేస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. ఇన్ఫెక్షన్ అవకుండా ఉంటుంది.

**చర్మ కాంతికి..**

పసుపును ఫేస్ ప్యాక్ తయారీలోనూ ఉపయోగించవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మ సమస్యలను తగ్గిస్తాయి. చర్మం కాంతివంతంగా మెరిసేలా చేస్తాయి. ఒక టీస్పూన్ పసుపులో 2 టేబుల్ స్పూన్ల అలొవెరా జెల్‌ను వేసి కలిపి మెత్తని పేస్ట్‌లా చేయాలి. దీన్ని ముఖంపై రాయాలి. 10 నిమిషాలు ఆగి కడిగేయాలి. ఇలా చేస్తుంటే మొటిమలు, మచ్చలు పోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. పసుపును నొప్పులను తగ్గించేందుకు కూడా ఉపయోగించవచ్చు. కొద్దిగా పసుపును తీసుకుని అందులో కొద్దిగా గోరు వెచ్చని ఆవనూనె లేదా ఆముదం వేసి కలిపి మెత్తని పేస్ట్‌లా చేయాలి. దీన్ని సంబంధిత భాగంపై రాసి శుభ్రమైన వస్త్రంతో కట్టులా లేదా బ్యాండేజ్‌లా కట్టాలి. రాత్రి పూట ఇలా చేయాలి. దీంతో ఆ భాగంలో ఉండే నొప్పి, వాపు తగ్గుతుంది. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈ మిశ్రమం బాగా పనిచేస్తుంది. ఇలా పసుపును వాడితే పలు వ్యాధులు, అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు.

## దగ్గు వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారా..

# అయితే ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..!

సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. అయితే జలుబు, జ్వరం తగ్గుతాయి కానీ దగ్గు మాత్రం అలాగే ఉంటుంది. ముఖ్యంగా జలుబు తగ్గే దశలో దగ్గు విపరీతంగా వస్తుంది. కొందరికి జలుబు లేకపోయినా విపరీతంగా దగ్గు మాత్రం ఉంటుంది. ఇది తీవ్ర ఇబ్బందిని కలగజేస్తుంది. అయితే దగ్గు నుంచి బయట పడాలంటే చాలా మంది మెడిసిన్‌ను తెచ్చి వేసుకుంటారు. దగ్గు సిరప్ తాగుతారు. కానీ ఆ అవసరం లేదు. పలు ఇంటి చిట్కాలను పాటిస్తే చాలు, దగ్గు వెంటనే తగ్గిపోతుంది. అలాగే ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఇక దగ్గు తగ్గేందుకు పాటించాల్సిన ఆ ఇంటి చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

దగ్గును సహజసిద్ధంగా తగ్గించడంలో తేనె అద్భుతంగా పనిచేస్తుంది. తేనె సహజసిద్ధమైన డిమల్సెంట్‌గా పనిచేస్తుంది. గొంతులో ఏర్పడే గరగరను తగ్గిస్తుంది. దీంతో దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. తేనెలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం తేనెను వాడడం వల్ల దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చని తేలింది. ఇక తేనెను ఎలా వాడాలంటే.. 1 లేదా 2 టీస్పూన్ల తేనెను నేరుగా అలాగే తినాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాలి. ఈ విధంగా తేనెను తీసుకుంటే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉప్పు నీటిని గొంతులో పోసుకుని పుక్కిలిస్తున్నా కూడా గొంతులో ఏర్పడే గరగర, దగ్గు, నొప్పి తగ్గుతాయి. అందుకు ఏం చేయాలంటే పావు టీస్పూన్ నుంచి అర టీస్పూన్ ఉప్పును 200 ఎంఎల్ గోరు వెచ్చని నీటిలో బాగా కలపాలి. ఈ నీళ్లను గొంతులో పోసుకుని 30 సెకన్ల పాటు పుక్కిలించాలి. తరువాత ఉమ్మేయాలి. ఇలా రోజుకు 3 లేదా 4 సార్లు చేస్తున్నా కూడా దగ్గు తగ్గిపోతుంది.

**హెర్బల్ టీ..**

దగ్గు సమస్య ఉన్నవారు ద్రవాలను అధికంగా తీసుకోవాలి. దీని వల్ల కఫం కరిగి బయటకు వస్తుంది. దగ్గు తగ్గిపోతుంది. గోర వెచ్చని నీళ్లు, సూప్, గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి, పుదీనా టీ వంటివి తాగాలి. అయితే దగ్గు ఉన్నవారు కెఫీన్ ఉండే టీ, కాఫీలను కొద్ది రోజుల పాటు తాగడం మానేస్తే మంచిది. బదులుగా హెర్బల్ టీ లేదా గ్రీన్ ఈ వంటివి సేవించాలి. కొందరు మద్యం సేవిస్తే దగ్గు, జలుబు తగ్గిపోతాయని భావిస్తారు. కానీ ఇందులో నిజం లేదు. నిజానికి మద్యం సేవిస్తే శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతుంది. దీంతో గొంతు త్వరగా తడి ఆరిపోతుంది. అప్పుడు దగ్గు ఇంకా ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక దగ్గు ఉన్నవారు మద్యం సేవించకూడదు.

**అల్లం..**

దగ్గు తగ్గేందుకు అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది.



ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి దగ్గును తగ్గేలా చేస్తాయి. చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి తాగుతుండాలి. లేదా నేరుగా ఒక టీస్పూన్ అల్లం రసం సేవించవచ్చు. రోజుకు 3 సార్లు ఇలా చేస్తుంటే ఫలితం ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమిలి తింటున్నా కూడా దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను కూడా తాగవచ్చు. అతి మధురం చూర్ణం కూడా దగ్గును తగ్గించేందుకు అద్భుతంగానే పనిచేస్తుంది. దీన్ని గోరు వెచ్చని నీటిలో కలిపి తాగితే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే 2 వారాలకన్నా ఎక్కువగా దగ్గు ఉన్నా తరచూ కఫం పడుతున్నా కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. నిర్లక్ష్యం చేయకూడదు.



స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల లో పాల్గొన్న మిస్ ఏసియా , జాతీయ హ్యాండ్ లూమ్ అంబాసిడర్ రష్మి ఠాగూర్... భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 7.



స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు

# సాయంత్రం సమయంలో చిరుతిండికి బదులుగా వీటిని తినండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!

సాయంత్రం అయిందంటే చాలు.. చాలా మంది ఏం చిరు తిండి తిందామా అని ఆలోచిస్తుంటారు. ప్రస్తుతం చాలా మంది అనారోగ్యకరమైన ఆహారాలనే స్నాక్స్ రూపంలో తింటున్నారు. దీంతో వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారు. అయితే సాయంత్రం సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాలను తింటే దాంతో పొట్ట నిండుగా ఉన్న ఫీలింగ్ కలగడమే కాదు, పోషకాలు కూడా లభిస్తాయి. అలాగే వ్యాధులను తగ్గించుకోవచ్చు. ఇక అలాంటి స్నాక్స్‌లో అంజీర్ ఒకటి అని చెప్పవచ్చు. ఇవి పండ్లుగా, డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ మనకు అందుబాటులో ఉన్నాయి. అయితే పండ్లు లభించాలంటే కేవలం సీజన్‌లోనే వస్తాయి. కానీ అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను మనం ఎప్పుడైనా కొనవచ్చు. అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను 3 లేదా 4 తీసుకుని ఉదయం నీటిలో నానబెట్టాలి. సాయంత్రం సమయంలో వీటిని స్నాక్స్‌లా తినాలి. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

**బరువు తగ్గేందుకు..**


అంజీర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందన్నమాట. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ అనే వ్యాధితో బాధ పడేవారికి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా రాత్రి పూట ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**300కు పైగా జీవక్రియలకు..**

అంజీర్ పండ్లలో మన శరీరానికి ఉపయోగపడే అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. కండరాలను పటిష్టం చేస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను తింటుంటే పొటాషియం కూడా అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉండేలా చేస్తుంది. డ్రై అంజీర్ పండ్లను తింటే మెగ్నిషియం కూడా అధికంగానే పొందవచ్చు. ఇది మన శరీరంలో 300కు పైగా జీవ రసాయనిక చర్యలను ప్రేరేపిస్తుంది. దీంతో కండరాలు, నాడులు ఆరోగ్యంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బీపీ అదుపులో ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యానికి..**

అంజీర్ పండ్లలో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. శరీరంలోని కణాలకు ఆక్సిజన్ ఎక్కువగా అందేలా చూస్తుంది. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. అంజీర్ పండ్లలో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు శరీరానికి శక్తి అందేలా చేస్తుంది. కణాలకు



మరమ్మత్తులు చేస్తుంది. ఈ పండ్లలో ఉండే మాంగనీస్ ఎముకల నిర్మాణానికి సహాయం చేస్తుంది. మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచి క్రిములను అడ్డుకుంటుంది. దీంతో వ్యాధులు, ఇన్ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. అంజీర్ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా అంజీర్ డ్రై ఫ్రూట్స్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# మెదడు ఆరోగ్యాన్ని పెంపొందించే 5 ఆరోగ్యకరమైన అలవాట్లు..

మెదడుకు మేలు చేసే ఆహారాలు తినండి..మీరు తినే ఆహారం మీ మెదడు పనితీరును ప్రభావితం చేస్తుంది. వాల్‌నట్‌లు, ఫ్లాక్స్‌సీడ్‌లు వంటివి ఒమేగా-3 కొవ్వులతో నిండి ఉంటాయి, ఇవి మీ మెదడులోని నరాలను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. "జామపండ్లు, దానిమ్మ వంటి పండ్లు మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి" అని వైద్యనిపుణులు వెల్లడిస్తున్నారు.

**మంచి నిద్ర..**

మీ మెదడులోని విష పదార్థాలను తొలగించడానికి, జ్ఞాపకశక్తిని నిల్వ చేయడానికి విశ్రాంతి అవసరం. అయితే రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం లేదా రాత్రిపూట ఫోన్ వాడటం దీన్ని ప్రభావితం చేస్తుంది. "చీకటిగా, నిశ్శబ్దంగా ఉండే గదిలో 7 నుంచి 8 గంటల నిద్ర పోవాలి. మంచి నిద్ర మీరు స్పష్టంగా ఆలోచించడానికి, మంచి నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది.

ప్రతిరోజూ వ్యాయామం..

వ్యాయామం మీ శరీరానికి మాత్రమే కాదు - మీ మెదడుకు కూడా అద్భుతమైనది. నడవడం, యోగా, సైక్లింగ్ లేదా గార్డెనింగ్ వంటి సాధారణ కార్యకలాపాలు మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచుతాయి, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. రోజుకు 30 నిమిషాల కదలిక మీ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, మెదడు పనితీరునుపెంచుతుంది.

**మీ మనస్సును చురుకుగా ఉంచండి..**

పజిల్స్ చేయడం, పుస్తకాలు చదవడం, జర్నలింగ్ చేయడం లేదా వంటకం లేదా సంగీత

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

ఆదివారం 08 - 06 - 2025

# విచక్షణ కోల్పోయిన అభిమానం



ఒకప్పుడు అభిమానం అనేది ఆదరణ, ప్రేమ, గౌరవభావాలతో ఉండేది. కానీ, ఇప్పుడు అది తన పరిధులు, పరిమితులను దాటి మానసిక రోగంగా మారింది. విచక్షణ కోల్పోయి ప్రాణాల మీదికి తెచ్చే ఫ్యానిజంగా రూపాంతరం చెందింది. మన దేశంలో ఇటీవల జరిగిన కొన్ని దుర్ఘటనలే అందుకు తార్కాణం. కొన్ని నెలల కిందట హైదరాబాద్‌లోని ఓ సినిమా థియేటర్‌లో నటులను చూసేందుకు వేల మంది అభిమానులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఓ మహిళ మరణించింది. ఆమె కుమారుడు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. సెలబ్రిటీలను చూసేందుకు జనం ఎగబడటం, థియేటర్ యాజమాన్యం సరైన భద్రతాచర్యలు చేపట్టకపోవడం, ప్రభుత్వ యంత్రాంగ నిర్లక్ష్యం ఫలితంగా ఓ కుటుంబం ఛిన్నాభిన్నమైంది. తాజాగా బెంగళూరులో లక్షల మంది పాల్గొన్న క్రికెట్ విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 11 మంది మరణించారు. తమ అభిమాన టీం గెలిచిన ఆనందాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వెళ్లిన 50 మందికిపైగా గాయపడ్డారు. ఇలాంటి దుర్ఘటనల్లో తప్పెవరిది? గుడ్డిగా సెలబ్రిటీలను ఆరాధించే అభిమానులదా? భద్రతా చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వ యంత్రాంగానిదా? కార్యక్రమాలు నిర్వహించే ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలదా? తప్పెవరిదైనా కావచ్చు.. చాలా మంది ఫ్యానిజానికి బానిసై తమ వ్యక్తిత్వాన్ని, వ్యక్తిగత జీవితాన్ని కోల్పోతున్నారు. 'నేను ఎవరు?' అనే ప్రశ్నకు 'ఫలానా సెలబ్రిటీ అభిమాని' అని చెప్పుకొనేందుకు వెంపర్లాడుతున్నారు. చదువు, కెరీర్, కుటుంబ బాధ్యతల కంటే సినిమా రిలీజ్, హీరో, క్రికెట్ తదితర విషయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. సెలబ్రిటీ హెయిర్‌స్టైల్, డైలాగ్‌లు, దుస్తులు, మాట్లాడే తీరు అన్నింటినీ అనుకరిస్తూ, మరో ప్రపంచంలో బతుకుతూ తమ జీవితాన్ని పూర్తిగా మరచిపోతున్నారు. విదేశాల్లో అభిమాన సంస్కృతి ఇలా ఉండదు. ఫుట్‌బాల్ ప్రపంచకప్ గెలిచిన అర్జెంటీనా జట్టు కోసం అక్కడి అభిమానులు రోడ్లెక్కారు. న్యూజిలాండ్, అమెరికాలోనూ అంతే. అక్కడ అభిమానాన్ని ఆచరణాత్మకంగా, సమతుల్యంగా చూస్తారు. విదేశాల్లో అభిమానం ఒక అనుభవం. కానీ, మన దేశంలో అది బానిసత్వంగా మారుతున్నది. అక్కడ సెలబ్రిటీలు కూడా దేవుళ్లలా కాదు, ప్రజల్లో ఒకరిలా మాత్రమే ఉంటారు. ఒకరిని చూసి ఊగిపోయేముందు 'నేనెందుకు హీరో కాలేను?' అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మీరు కూడా ఏదో ఒక రంగంలో మేటి కావచ్చు కదా! ఆ రంగంలో మీరెందుకు హీరో కాలేరు? వాళ్లు శ్రమించారు.. క్రికెటర్లయ్యారు. వీళ్లు కష్టపడ్డారు.. నటులయ్యారు. వాళ్లు కొత్త దారులు వెతికారు.. నాయకులయ్యారు. ప్రయత్నిస్తే మీరెందుకు సాధించలేరు? వాళ్ల విజయాలను చూసి స్ఫూర్తి పొందడంలో తప్పు లేదు. కానీ, వాళ్ల కోసం జీవితాన్ని పణంగా పెట్టడం తప్పు. అభిమానం మార్గనిర్దేశం కావాలే తప్ప, మరణం కాకూడదు. మీ జీవిత లక్ష్యాలు, మీ కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తు కోసం శ్రమించండి. మీ లక్ష్యాలు, కష్టాలు, స్వప్నాలను గౌరవించండి. యువత మారితేనే దేశం మారుతుంది.

# అదానీకి ఎల్ఐసీ ఫలహారం




జీవితబీమా తప్పనిసరి అనే భావన స్థిరపడిపోయిన రోజులివి. అందుకే ఇప్పుడు బీమా అనేది బిగ్ బిజినెస్ జాబితాలోకి చేరిపోయింది. ఆర్థిక సరళీకరణలు వచ్చేవరకూ బీమా రంగంలో భారతీయ జీవిత బీమా (ఎల్ఐసీ) సంస్థ ఏకచ్ఛత్రాధిపత్యం చెలాయించేది. 2000 సంవత్సరంలో ప్రైవేటు కంపెనీలను బీమాలోకి అనుమతించడంతో ఇబ్బడిముబ్బడిగా కంపెనీలు వచ్చాయి. అయినా ఎల్ఐసీదే అగ్ర స్థానం. ప్రభుత్వానికి ఎల్ఐసీ భారీగా డివిడెండ్లు, లాభాలు చెల్లించడమే కాకుండా రుణ నిర్వహణలోనూ తోడ్పడుతుంది. ఇది సంస్థ పట్ల ప్రజల నమ్మకానికి అద్దంపట్టే సంగతి. కానీ, ఇప్పుడు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఈ బంగారు బాతును తమ ప్రియతమ వాణిజ్యవేత్త అదానీ సేవకు వినియోగిస్తున్నది. పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలోని ఈ సంస్థలోకి ప్రైవేటు పెట్టుబడులను అనుమతించడం ఒక ఎత్తయితే ఇప్పుడు సంస్థ పెట్టుబడులను ప్రైవేటు కంపెనీ చేతుల్లో పెట్టడం మరొకెత్తు. అదానీ పోర్టు కంపెనీ ఇటీవల జారీచేసిన రూ.5,000 కోట్ల బాండ్లను గుండుగుత్తగా ఎల్ఐసీ కొనుగోలు చేయడంపై మార్కెట్‌లో దుమారం చెలరేగింది. ఆ బాండ్లను కొనుగోలు చేసేందుకు సంస్థాగత పెట్టుబడిదారులెవరూ ముందుకురాని ప్రతికూల పరిస్థితుల్లో ఈ నిధులను బాండ్ల పేరిట మళ్లించడం గమనార్హం. ఇది పెట్టుబడి నిర్ణయంగా కాకుండా సమస్యల సుడిగుండంలో ఉన్న సంస్థను బయటపడేసేందుకు అందిస్తున్న ఆపన్నహస్తంగా కనిపిస్తున్నది. ఇంకా సూటిగా చెప్పాలంటే ఎల్ఐసీ లోగోలోని రెండు చేతుల మధ్య ప్రాణదీపాన్ని తీసేసి అదానీ గ్రూపును పెట్టడం తప్ప మరోటి కాదు. ఎవరూ నమ్మని సంస్థను ఎల్ఐసీ మాత్రం ఎందుకు గుడ్డిగా నమ్మాలి? అదానీ గ్రూపులో ఎల్ఐసీ పెట్టుబడులు పెట్టడం ఇదే మొదటిసారి కాదు. ఈ సరికే అవి రూ.60 వేల కోట్లు దాటాయి. ఇప్పుడు మరో విడత నిధులు అందిస్తున్నారు. అదానీ గ్రూప్ బాండ్లకు చెల్లించబోయే 7.7 శాతం వడ్డీ మహా ఎక్కువ అన్నట్టుగా ఎల్ఐసీ అధికారులు సెలవిస్తున్నారు. రిస్క్‌తో రాబడి సరిపోలడం లేదనేదనేది మార్కెట్ విశ్లేషణ. రేపు అదానీ గ్రూపు అప్పుల భారం కింద నలిగిపోతే బీమా పాలసీదారుల నష్టాలకు ఎవరు జవాబు చెప్తారు? బీజేపీ ఒక పథకం ప్రకారం ప్రజల సంపదను అడ్డూఅదుపూ లేకుండా ప్రైవేటు జేబుల్లో పెడుతున్నదనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి? ఎల్ఐసీ భారత ప్రజల సంస్థ. అందులో ఉండేది ప్రజల సొమ్ము. దానిని ప్రమాదకరమైన రీతిలో ప్రైవేటుపరం చేయడం ఏ మాత్రం భావ్యం కాదు. కార్పొరేట్లకు కొమ్ముకాసే బీజేపీ పాలనలో ఎల్ఐసీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ గ్రూప్‌నకు ఏటీఎంగా మారడం విచారకరం.

# మూడేండ్లకే గ్యారెంటీ లేదు!



మరో పదిహేను రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరు నెలల క్రితం ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన మరిచిపోయారు. ఎవరూ గుర్తు చేసే పరిస్థితి లేదు. ఇప్పుడు గ్రామాల్లో సర్పంచ్ కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. 15 రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తామని, తమ సత్తా చూపిస్తామని మీడియా సమావేశంలో సవాల్ చేసినవాళ్లు తోక ముడిచారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ఏమవుతుందో, ఫలితాలెలా ఉంటాయో అన్నది అందరికన్నా అధికారంలో ఉన్నవాళ్లకే బాగా తెలుసు. అందుకే వాళ్లు ఎన్నికల ఊసెత్తడం లేదు. పదిహేను రోజుల మాట దేవుడెరుగు, ఇంకా మిగిలి ఉన్న మూడేండ్ల కాలంలో కూడా ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం కాంగ్రెస్ సర్కారుకు లేదు. కాంగ్రెస్ ఎప్పుడు అధికారంలో ఉన్నా పంచాయతీ ఎన్నికల నిర్వహణ పట్ల ఆసక్తి చూపదు. 'ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్‌లు అందరూ మా వారే' అని టీడీపీ ఆవిర్భావానికి ముందు సీఎంగా ఉన్న టి.అంజయ్య ప్రకటించారు. పంచాయతీ ఎన్నికలు ఎలాగూ పార్టీ రహితంగా జరుగుతాయి. అంజయ్య తరహాలో 'గెలిచినవాళ్లంతా మా వాళ్లే' అని చెప్పుకోనైనా ఎన్నికలు జరపవచ్చు. కానీ, రేవంత్ ప్రభుత్వం ఆ ధైర్యం కూడా చేయడం లేదు. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఇంతటి వ్యతిరేకతను గతంలో ఏ ప్రభుత్వమూ మూటగట్టుకోలేదు. ఆరు గ్యారెంటీల అమలు మాట దేవుడెరుగు, బీఆర్ఎస్ అమలుచేసిన పథకాలు సైతం ప్రజలకు అందడం లేదు. విద్యు త్తు కోతలను ప్రజలకు తిరిగి రుచి చూపిస్తున్నారు. హామీల అమలుకు దిక్కు లేదు.. పంచాయతీ ఎన్నికల మాట ఎలా ఉన్నా, అసలు రాష్ట్రంలో పాలన ఉందా? అనే అనుమానం కలుగుతున్నది. రిటైరై ఏడాది గడిచినా ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్ దక్కడం లేదు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, అప్పులు చేద్దామన్నా ఎవ్వరూ నమ్మడం లేదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభల్లో చెప్తున్నారు. ఓ వైపు అప్పు కోసం వెళ్తే చెప్పులు ఎత్తుకెళ్లే దొంగలా చూస్తున్నారని గత నెలలోనే చెప్పిన ఆయన, రాష్ట్రావతరణ వేడుకల్లో మాత్రం 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తానని ప్రగల్భాలు పలికారు. నెల రోజుల్లో తెలంగాణలో ఏం మారిందో మరి? సీఎంకు ఉపన్యాసాలు రాసిచ్చే పీఆర్వోలు మారి ఉండవచ్చు. అంతేతప్ప, చెప్పులు ఎత్తుకెళ్లే దొంగల స్థితి నుంచి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చే పునాదుల నిర్మాణమే జరగలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారం, కాంగ్రెస్ హై కమాండ్‌ను మచ్చిక చేసుకోవడం, కాంగ్రెస్ సీనియర్ల బలహీనతలపై సీఎంకు బాగానే అవగాహన ఉండవచ్చు. కానీ, తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చే వ్యూహం, అవగాహన, ప్రణాళిక ఆయన వద్ద లేవు. కోటి మంది మహిళలను వచ్చే మూడేండ్లలో కోటీశ్వరులను చేసేస్తామని హామీ కూడా ఇచ్చేశారు. కల్యాణలక్ష్మితోపాటు ఇస్తామన్న తులం బంగారం అడిగితే డబ్బులు లేవని చెప్తున్నారు. తులం బంగారం ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ, మూడేండ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తారట. విజన్-2047 కూడా రేవంత్‌రెడ్డి సొంత డైలాగ్ కాదు. ఈ ప్రచారం రేవంత్‌రెడ్డికి తెలియదని కాదు. 'నేను ఫొటోలు దిగి ఎవరికో నిరూపించాల్సిన అవసరం లేదు' అని చెప్తున్నారు తప్ప, అపాయింట్‌మెంట్ సాధించి ఆ ప్రచారానికి మాత్రం ఆయన చెక్ పెట్టలేకపోతున్నారు. వచ్చే మూడేం డ్ల తన పదవికే గ్యారెంటీ లేని ముఖ్యమంత్రి 2047 నాటికి, అంటే ఇంకో 22 ఏండ్లలో ఏం చేస్తారో చెప్తున్నారు. ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే అదే అద్భుతం. చంద్రబాబు అయినా, మరో ప్రాంతీయ పార్టీ నాయకుడు అయినా విజన్-2020, విజన్-2047 అని ఏం చెప్పినా చెల్లుబాటు అవుతుంది. అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీ వారి చేతుల్లోనే ఉంటుంది. మరో 50 ఏండ్ల తర్వాత విజన్ గురించి కూడా వాళ్లు చెప్పుకోవచ్చు. కాంగ్రెస్‌లో హై కమాండ్ ఇష్టాలే తప్ప, సొంత ఇష్టాయిష్టాలు ఏముంటాయి? 'రాష్ట్ర అధికారిక చిహ్నంలోని చార్మినార్, కాకతీయ తోరణాలు రాచరికానికి చిహ్నాలు. నాకు నచ్చలేదు. వాటిని మారుస్తాను' అని అధికారంలోకి రాగానే సీఎం ప్రకటించారు. హై కమాండ్ అక్షింతలతో ఆ మార్పు నిరవధిక వాయిదా పడింది. అధికార చిహ్నంపైనే అధికారం లేని సీఎం 2047 వరకు ఏం చేస్తారో చెప్పడం హాస్యాస్పదం. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేద్దురు కానీ, ముందు ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు చెల్లించండి.

# నీళ్లిచ్చినందుకా నోటీసులు?



ఎన్నడూ పారని కాల్వలు నిండుగా పారుతున్నాయి. బీడువారిన పొలాలన్నీ పచ్చగా కళకళలాడుతున్నాయి. తద్వారా పంటలు విరివిగా పండుతున్నాయి. రైతుల ముఖాల్లో చిరునవ్వులు విరబూస్తున్నాయి. రైతుల ఆదాయం ఇప్పుడు రెండింతలైంది. దీనికి కారణం ఎవరో వారికీ తెలుసు. కానీ, ఆ వాస్తవాన్ని కప్పిపుచ్చడానికి ప్రభుత్వంతో పాటు కొన్ని పత్రికలూ ప్రయత్నిస్తున్నాయి. బృహత్తర పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆదినుంచీ ఇదే రాద్ధాంతం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాలికి బలపం కట్టుకుని మరీ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే, ఆయనంటే గిట్టనివారు పనిగట్టుకొని మరీ విషప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు పాలించింది కాంగ్రెస్, టీడీపీలే. ఆ పార్టీలు పేరుకే ప్రాజెక్టులు కట్టాయి. కానీ, నీళ్లు మాత్రం ఇయ్యలేదు. నీళ్లు లేనిచోట ప్రాజెక్టులు కట్టి తెలంగాణను మాయజేశారు. మా పాలమూరును దత్తత తీసుకున్నా కష్కెడు నీళ్లు ఇయ్యలే. గోదావరి, కృష్ణమ్మల ఒడ్డునే ఉన్న బిడ్డల గొంతు తడపలేకపోయారు ఆ మహా నేతలు. ఇదీ నాటి తెలంగాణ దీనస్థితి. 'మా నీళ్లు మాగ్గావాలె' అనే నినాదం ఎత్తిపట్టి, ఎలుగెత్తి చాటింది కేసీఆరే. మహోత్తర ఉద్యమంతో తెలంగాణను సాధించారు. ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని నడిపించారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు.. ఆ తర్వాత పరిస్థితులను పరికించి చూస్తే తెలిసిపోతుంది కేసీఆర్ ఏం సాధించారనేది. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సారెస్పీ అరువై ఏండ్ల చరిత్రను చూడండి. ఒక్క పంటకూ నీరందించని దుస్థితి. అదే ఎస్సారెస్పీ ఇప్పుడు రెండు తరి పంటలకూ నీరందిస్తున్నది. ఇదెలా సాధ్యమైంది? తెలంగాణలో పంట ఉత్పత్తి ఎలా పెరిగింది? అప్పుడు లేనిది, ఇప్పుడెలా సాధ్యమవుతున్నది. వీటన్నింటికీ సమాధానం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటే. దాని ఫలితంగానే నాడు పల్లేర్లు మొలిచిన రేగళ్లలో నేడు గోదారి పరవళ్లు తొక్కుతున్నది. తెలంగాణ వరదాయిని అనే పేరును గోదావరి సార్థకం చేసుకుంటున్నది. అయినప్పటికీ ఈ ఫలితాలన్నింటినీ విస్మరిస్తూ రాజకీయ బేహారులు, కుహనా మేధావులు కాళేశ్వరంపై కక్షగడుతున్నారు, విష ప్రచారాలకు దిగుతున్నారు. తిప్పిపోతలని, కరెంటు చార్జీల భారమని, నిర్వహణ అసాధ్యమని అవాకులు, చెవాకులు పేలుతున్నారు. దీనికి కార ణం లేకపోలేదు. దశాబ్దాలుగా తాము సాధించలేని ప్రగతిని కేసీఆర్ పదేండ్లలో సాధించారని, మండుటెండల్లో మత్తళ్లు దుంకించారని, జలఫలాలను తెలంగాణ రైతాంగానికి అందించారనీ ఉమ్మడి ఏపీలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేసేనాటికి ప్రధాన జలాశయం 12 టీఎంసీల సామర్థ్యం తగ్గిపోయింది. కాల్వలన్నీ పూర్తయ్యేసరికి మరో 10 టీఎంసీల సామర్థ్యం తగ్గింది. ఇక ఎస్సారె-స్పీ స్టేజ్-1లో అంటే ఎల్ఎండీకి ఎగువన ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాల్వ 0-146 కిలోమీటర్ల వరకు 4,62,920 ఎకరాలు, దిగువన అంటే కాకతీయ కెనాల్ 146-284 కిలోమీటర్ల వరకు 5,05,720 ఎకరాలు, మొత్తంగా 9,68,640 ఎకరాల ఆయకట్టుకు నీరందించాల్సి ఉన్నది. అందులో 1/3 తరి, 2/3 మెట్ట పంటలకు నీరందేలా ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ, ఉమ్మడి పాలనలో ఏనాడూ స్టేజ్-1లో ఆ ఆయకట్టుకు నీరందించిన దాఖలాల్లేవు. ప్రాజెక్టు చరిత్రలో వానకాలం, యాసంగి కలిపినా మొత్తంగా 9 లక్షల ఎకరాలు దాటలేదంటే ఆ ప్రాజెక్టు దుస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఎస్సారెస్పీ మొదటి దశ ఆయకట్టుకే దిక్కు లేదంటే 1984లో రెండో దశ చేపట్టారు. కాకతీయ కాల్వను 284 కిలోమీటర్ల నుంచి 347 కిలోమీటర్లకు విస్తరించి మరో 4,40,000 ఎకరాలకు నీరందించాలని నిర్ణయించారు. రాష్ట్ర ఏర్పాటు నాటికి ఆ పనులేవీ పూర్తికాలేదు. మరోవైపు పూర్తయిన కాల్వలు సైతం నీళ్లివ్వకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ప్రాజెక్టు కింద ప్రతిపాదించిన ఆయకట్టు అంతా కాగితాలపై తప్ప, వాస్తవంలో నాలుగైదు లక్షల ఎకరాలకు నీళ్లు పారడమే గగనమైంది. నిజాంసాగర్ కింద ఉన్న ఆయకట్టుదీ అదే దుస్థితి. చెరువుల కింద ఆయకట్టూ అంతమాత్రమే. కాళేశ్వరం పూర్తయిన తర్వాత స్టేజ్-1, స్టేజ్-2ల ద్వారా ప్రాజెక్టు కింద మొత్తం ఆయకట్టుకు రెండు పంటలకు నీరందుతున్నది. కేంద్రప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టు డీపీఆర్‌లో 18.25 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, వరదకాల్వ, సింగూరు ప్రాజెక్టుల కింద 18.82 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమే. కాళేశ్వరం ద్వారా తొలి ప్రయోజనం పొందేది, ప్రస్తుతం లబ్ధి పొందుతున్నది కూడా పైన పేర్కొన్న ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టు రైతాంగమే. ఆ ప్రాజెక్టుల్లో నీటి సరఫరాకు కాల్వల వ్యవస్థ సిద్ధంగా ఉండటమే అందుకు కారణం. పదేండ్లలో రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు మూడు రెట్లు పెరగడానికి కాళేశ్వరం ప్రాజెక్టు దోహదం చేసిందనేది అక్షర సత్యం. వ్యవసాయ ఉత్పత్తులే కాదు, చేపల ఉత్పత్తి కూడా అదే స్థాయిలో పెరిగింది. ప్రజల ఆదాయం పెరిగినందువల్ల పరోక్ష పన్నుల రూపంలో కూడా గణనీయమైన ఆదాయం రాష్ట్ర ఖజానాకు చేరుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా రాబోయే వందేండ్ల వరకు హైదరాబాద్ నగరానికి నీటికి ఢోకా లేదు. తెలంగాణ ప్రగతిలో కీలకమైన కాళేశ్వరాన్ని చూసి ఓర్వలేక కొందరు.. తెలంగాణ బీళ్లకు నీళ్లు పారడం చూడలేక ఇంకొందరు.. దశాబ్దాల ఉమ్మడి పాలనా వైఫల్యాలను ఎత్తిచూపుతున్నదనే ఆక్రోశం.. తమ అసమర్థతను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో మరికొందరు రాజకీయ బేహారులు, అవకాశాల కోసం ఆ రాజకీయ నేతల పంచన చేరిన కుహనా మేధావులు ఇంకొందరు.. అంతా కలిసి ప్రాజెక్టుపై ముప్పేట దాడి చేస్తున్నారు. కట్టుకథలతో అప్రతిష్ట పాల్జేయాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ఎన్ని కుట్రలు చేయాలో అన్నీ చేస్తున్నారు. ఇప్పుడు మేడిగడ్డ బరాజ్ వంతు వచ్చింది. ఆ ఘటనను సాకుగా చూపి మొత్తంగా ప్రాజెక్టే నిరర్థకమనే విష ప్రచారాన్ని మళ్లీ ప్రారంభించారు. తెలంగాణ వ్యతిరేక శక్తులన్నీ కలిసి ఏకంగా కేసీఆర్‌ను దోషిగా చూపాలనే కుట్రలకు తెరలేపాయి. అందులో భాగంగానే ఈ కమిషన్ విచారణ, కేసీఆర్‌కు నోటీసులు. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ప్రజలను భ్రమల్లో కొంతకాలం ఉంచవచ్చేమో కానీ, ఎల్లకాలం ఉంచడం ఎవరితరమూ కాదు. ఎవరెన్ని విధాలుగా దుష్ప్రచారం చేసినా కేసీఆర్ రూపొందించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రగతి రథచక్రం. ఇది అక్షర సత్యం.

# మనుషులు మాయం మృతదేహాలు దహనం



మనది ప్రజాస్వామ్య దేశమని గొప్పగా చెప్తుంటాం. ప్రజాస్వామిక హక్కులేమో గానీ ప్రాథమిక హక్కుల ఫలాలు కూడా అందుకోలేకపోతున్నాం. మన దేశంలో అలాంటి పాలన సాగుతున్నది. ఇప్పటికే నక్సలైట్ల పేరిట 18 వేల నుంచి 20 వేల మందిని ఎన్‌కౌంటర్ చేశారని చరిత్ర చెప్తున్నది. నక్సలైట్ ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వాల అణచివేత రూపాలు మారుతున్నాయే తప్ప, హత్యాకాండలు మాత్రం ఆగడం లేదు.నారాయణపూర్‌లో 2025 మే 21న జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు చనిపోయారని ప్రభుత్వం చెప్తున్నది. కానీ, అది ఎన్‌కౌంటర్ కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. సజీవంగా పట్టుకున్న నంబాల కేశవరావును చిత్రహింసలు పెట్టి ప్రభుత్వం కాల్చిచంపిందనే ఆరోపణలు వస్తున్నాయి. ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలేనని హక్కుల సంఘాలు దశాబ్దాల నుంచి దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నాయి. అయినా ప్రభుత్వాల్లో చలనం రావడం లేదు. అయితే, 1995లో మధుసూదన్‌రావు హత్య తర్వాత ఉమ్మడి ఏపీ న్యాయస్థానంలో సుదీర్ఘ న్యాయపోరాటం జరిగింది. తత్ఫలితంగా విస్తృత ధర్మాసనం ఒక కీలక తీర్పు వెలువరించింది. ఆ తీర్పు ఫలితంగా ఎన్‌కౌంటర్ల హత్యాకాండలు ఆగిపోతాయని భావించాం. కానీ, ఆ తీర్పును నిలిపివేయాలని కోరుతూ చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ తీర్పును నిలిపివేస్తూ, దాని స్థానంలో సుప్రీంకోర్టు బలహీనమైన (పీయూసీఎల్ వర్సెస్ మహారాష్ట్ర) తీర్పును ఖరారు చేసింది. నాటినుంచి ఈ ఎన్‌కౌంటర్ల హత్యాకాండలు కొనసాగుతూనే ఉన్నాయి. గతంలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో సుమారు 400 మందికి పైగా ఆదివాసీలు మరణించారు. 2005లో కొనసాగిన సల్వాజుడుంకు మరో రూపమే ప్రస్తుత 'ఆపరేషన్ కగార్'. నాడు ఆదివాసీల బేస్‌క్యాంపులను ఏర్పాటు చేయగా, నేడు దేశంలోని లక్షలాది మంది సాయుధ బలగాలను ఆదివాసీ ప్రాంతాలకు తరలించి సాయుధ బేస్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నారు. దండకారణ్యాన్ని చుట్టుముట్టిన సాయుధ బలగాల చేతుల్లో ఆదివాసీలు చనిపోతూనే ఉన్నారు. ఆదివాసీల హననం తర్వాత అడవిని కార్పొరేట్లకు ప్రభుత్వం పూర్తిగా అప్పగించేస్తుంది. దాంతో ప్రభుత్వ బాధ్యత తీరిపోతుంది. ప్రభుత్వాలకు ఆ కార్పొరేట్ కంపెనీలు వేల కోట్ల రూపాయలు ముట్టచెప్తాయి. కార్పొరేట్లకు ఖనిజ సంపద ఇస్తున్న ప్రభుత్వం.. ప్రజలకు మాత్రం వారి కుటుంబ సభ్యుల మృతదేహాలు కూడా ఇవ్వడం లేదు. ఇదెంత అమానుషం. కుమ్రం భీం పోరాటం తర్వాత నిజాం సర్కారు మానసిక తత్వవేత్త హైమన్‌డార్ఫ్‌ను తీసుకువచ్చి పరిశోధన చేసి మరీ వారి సమస్యలను తీర్చే ప్రయత్నం చేసింది. కానీ, నక్సలైటు ఉద్యమంపై ఏ ప్రభుత్వమూ అటువంటి పరిశోధన చేయలేకపోయింది. అందుకు బదులుగా నిరంతరం అణచివేతనే నమ్ముకున్నది. అందువల్ల ఆ ఉద్యమం మరింతగా విస్తృతమై ఏదో ఒక రూపంలో, ఏదో ఒక పేరిట 17 రాష్ర్టాల్లో ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నది. ప్రభుత్వాలు హత్యాకాండలను నమ్ముకున్నంతగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని విశ్వాసంలోకి తీసుకోలేపోయాయి. అందువల్లనే ఏ ప్రభుత్వమైనా గాని సాయుధ బలగాల ద్వారా వివిధ రకాల ఆపరేషన్లు చేయించడం, ఎన్‌కౌంటర్ల పేరిట శాంతిభద్రతలను కాపాడుతున్నట్టుగా నటిస్తున్నాయి. ప్రభుత్వం ఇటీవల అత్యంత దారుణంగా నంబాల సహా 28 మందిని ఎన్‌కౌంటర్ పేరిట హత్య చేసింది. వారిలో ఏపీ, తెలంగాణకు చెందినవారు ఐదుగురున్నారు. వారి మృతదేహాలను కుటుంబసభ్యులకు ఇవ్వలేదు. పైగా మృతదేహాల కోసం వెళ్లిన కుటుంబసభ్యులు, బంధువులకు కౌన్సెలింగ్ పేరిట భయానక వాతావరణాన్ని సృష్టించడం అత్యంత ఖండనీయం. పెద్దగా రాజకీయ చైతన్యం లేకపోయినా వారు బలమైన రాజకీయ పోరాటాన్ని కొనసాగించారు. వాళ్లకు తెలిసినంతగా కూడా ప్రభుత్వాలకు తెలియకుండా పోయింది. మనిషి సజీవంగా ఉన్నప్పుడే రాజకీయ అవగాహనతో పోరాటాలు చేస్తాడు. విగతజీవిగా రాజకీయాలేం చేస్తాడు? ఆ మాత్రం తెలియకుండా మృతదేహానికి ఇవ్వాల్సిన గౌరవమర్యాదలు ఇవ్వకపోవడం ఎంత అన్యాయం? 1995-2000 మధ్యలో శవాల స్వాధీన కమిటీ పేరుతో మృతదేహాలకు హక్కులుంటాయని డిమాండ్ చేస్తూ, గౌరవంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన ఘనత తెలుగు ప్రజానీకానికి ఉన్నది. ఆ చైతన్యం నుంచే కుటుంబ సభ్యులందరూ నారాయణపూర్‌కు వెళ్లి తమవారి మృతదేహాల కోసం వారం రోజులు పడిగాపులు కాశారు. కానీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం కాటికాపరి అవతారమెత్తింది. అయితే, ఉద్దేశపూర్వకంగా ఈ మృతదేహాలను రానివ్వకుండా చంద్రబాబు అడ్డుకున్నాడనే ఆరోపణలున్నాయి. ఎక్కడ చనిపోతే అక్కడే దహనం చేస్తే ఉద్యమకారుల దాడుల్లో చనిపోయిన రాజకీయ నాయకులకు స్వగ్రామాల్లో ఎందుకు అంత్యక్రియలు నిర్వహించారు? ఈ ఐదుగురి మృతదేహాల అంతిమ సంస్కారాలు నిర్వహించకుండా ప్రభుత్వం ఎందుకు అడ్డుపడింది? ఇది మావోయిస్టు ఉద్యమ చైతన్యం కాదు. ఒక కుటుంబ మృతదేహానికి సంబంధించిన చైతన్యం. ఆ చైతన్యాన్ని కూడా అణచివేసే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం ఏ ప్రజాస్వామిక హక్కులు, ఏ ప్రాథమిక హక్కులను కాపాడగలుగుతుంది? ఇప్పటికే దేశంలో గాని, రాష్ట్రంలో గాని ప్రాథమిక హక్కులు అమలవుతున్నాయా అంటే కచ్చితంగా చెప్పలేం. రాజకీయ ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా, రాజకీయ పార్టీల అభివృద్ధే దేశాభివృద్ధిగా పాలకులు భావిస్తున్నారు. ప్రభుత్వాలపై విశ్వాసం కోల్పోయిన ప్రజలు ప్రజాస్వామిక విలువల్లో భాగంగా వారి వారి పోరాటాలు, ఆచరణను వాళ్లే నిర్దేశించుకుంటారు. అది వాళ్ల హక్కు కూడా.

# మత్స్యకారులపై కక్షగట్టిన కాంగ్రెస్



తెలంగాణ తొలి ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనా కాలంలో పదేండ్లపాటు కళకళలాడిన రాష్ట్ర మత్స్యరంగం, స్వయంగా ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న మత్స్యశాఖ గడిచిన ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో కునారిల్లుతున్నాయి. ఈ రంగంపై ప్రత్యక్షంగా ఆధారపడిన నాలుగున్నర లక్షల మంది మత్స్యకారులు, పరోక్షంగా ఆధారపడిన వారి కుటుంబ సభ్యులు 20 లక్షల మంది తిండికి నోచుకోక విలవిల్లాడుతున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని మత్స్యకారుల కోసం సరికొత్త పథకాలను ప్రవేశపెట్టి, తమ బతుకులకు మరింతగా భరోసాను కల్పిస్తుందని మత్స్యకారులు గంపెడాశలు పెట్టుకున్నారు. కానీ, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను సైతం కాంగ్రెస్ అటకెక్కించింది. దీంతో మత్స్యకారులు ఇప్పుడు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ మత్స్యరంగం పూర్తి నిర్లక్ష్యానికి గురైంది. తెలంగాణ సిద్ధించాక బీఆర్ఎస్ సర్కారు వినూత్న పథకాలను ప్రవేశపెట్టి మత్స్యకారుల్లో కొత్త ఆశలను చిగురింపజేసింది. అయితే, గత ఏడాదిన్నరగా ఆ ఆశలన్నీ మళ్లీ అడుగంటిపోయాయి. మొత్తంగా మత్స్యరంగమే అగమ్యగోచరంగా తయారైంది. ఎన్నికల వేళ కాంగ్రెస్ వాగ్దానాలను చూసి ఆ పార్టీ అధికారంలోకి వస్తే మత్స్యరంగం అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేస్తుందని మత్స్యకారులు నమ్మారు. తమ బతుకులు మరింతగా మెరుగుపడతాయని ఆశపడ్డారు.. చేపపిల్లల పంపిణీ పథకం కోసం రూ.100 కోట్లను ప్రభుత్వం కేటాయించినట్టు అధికారులు నమ్మబలికారు. గతంలో వలె కాకుండా వినూత్నంగా ఈసారి రెండు దశల్లో 50 శాతం చొప్పున పంపిణీ చేస్తామని, చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. కానీ, మత్స్యశాఖ అధికారులు ప్రకటించిన లెక్కల ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల చేపపిల్లలను మాత్రమే నీటివనరుల్లో వదిలారు. రిజర్వాయర్లలో రొయ్య పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేశారు. గతంలో బీఆర్ఎస్ సర్కారు ఏటా 60-86 కోట్ల చేపపిల్లలను రాష్ట్రంలోని చెరువుల్లో వేసింది. దీంతో గతాన్ని గుర్తుచేసుకొని, ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును చూసి మత్స్యకారులు నెత్తీనోరు బాదుకుంటున్నారు. 2023-24 సంవత్సరంలో పంపిణీ చేసిన చేపపిల్లల బిల్లులను పూర్తిగా చెల్లిస్తేనే తాము 2024-25 సంవత్సరానికి చేపపిల్లలను పంపిణీ చేస్తామని కాంట్రాక్టర్లు తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో స్వయంగా మత్స్యశాఖ డైరెక్టర్ కాంట్రాక్టర్లకు హా మీ ఇచ్చారు. అయినప్పటికీ, గతేడాది పంపిణీ చేసిన 28 కోట్ల చేపపిల్లలకు సంబంధించిన సుమారు రూ.34 కోట్లు ఇప్పటివరకు చెల్లించలేదు. కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను సైతం మత్స్య శాఖ సాకులు చెప్తూ పాటించడం లేదు. రాష్ట్ర మత్స్యరంగానికి వెన్నెముకలా నిలుస్తున్న మత్స్యసహకార సంఘాల వ్యవస్థ ఏడాదిన్నరలో పూర్తిగా నిర్వీర్యమైంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రంలో సుమారు 3,650 మత్స్యసహకార సంఘాల్లో దాదాపు 3 లక్షల మంది మత్స్యకారులు సభ్యులుగా ఉన్నారు. బీఆర్ఎస్ హయాంలో రెండు దశల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాల ఫలితంగా మత్స్యసహకార సంఘాల సంఖ్య 6 వేలకు, సభ్యుల సంఖ్య సుమారు నాలుగున్నర లక్షలకు చేరుకున్నది. మహిళా మత్స్యసహకార సంఘాలతోపాటు మత్స్య మార్కెటింగ్ సొసైటీలను సైతం కొత్తగా ఏర్పాటు చేశారు. ప్రతీ కుటుంబంలో నుంచి 18-60 ఏండ్ల వయసున్న కనీసం ఒక్కరిని అయినా మత్స్యసహకార సంఘాల వ్యవస్థలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకున్నది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కొత్త మత్స్యసహకార సంఘాలను ఏర్పాటు చేయలేదు. సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిగా నిలిపివేసినట్టు ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం అప్పటి ప్రభుత్వం జిల్లాల సంఖ్యను 33కు పెంచగా, అందుకు అనుగుణంగా జిల్లా మత్స్యసహకార సంఘాల వ్యవస్థను కూడా పూర్తిగా పునర్వ్యవస్థీకరించింది. 33 జిల్లాల్లోనూ సహకార సంఘాలను కొత్తగా ఏర్పాటు చేసి, తాత్కాలిక కమిటీలను నియమించింది. సహకార ఎన్నికల చట్టం నిబంధనలకు అనుగుణంగా ఈ సంఘాలకు, రాష్ట్రస్థాయిలో 'తెలంగాణ రాష్ట్ర మత్స్యసహకార సంఘాల సమాఖ్య' (ఫిషరీస్ ఫెడరేషన్) పాలక మండలికి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కాంగ్రెస్ సర్కారును పలుమార్లు ఆదేశించింది. అయినా మత్స్యశాఖ ఉన్నతాధికారులు కుంటిసాకులతో కాలయాపన చేస్తున్నదే తప్ప ఎన్నికలు నిర్వహించడం లేదు. ఉమ్మడి ఏపీలో నిర్లక్ష్యానికి, అణచివేతకు గురైన తెలంగాణ మత్స్యరంగాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు పరిచింది. దేశంలో ఎక్కడా లేని విధంగా 2016 నుంచి 2023 వరకు ఎనిమిది దశల్లో రూ.కోట్ల వ్యయంతో 100 శాతం సబ్సిడీతో ఏటా ఉచితంగా చేపపిల్లలు పంపిణీ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగా రాష్ట్రంలోని చెరువులన్నీ ఎల్లవేళలా నిండుకుండల్లా తొణికిసలాడాయి. ఫలితంగా రాష్ట్రంలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. మత్స్యసహకార సంఘాలను మరింతగా బలోపేతం చేయాలనే సంకల్పంతో 'జాతీయ సహకార ఆర్థిక సంస్థ' (ఎన్సీడీసీ) రుణసాయంతో రూ.వెయ్యి కోట్లతో సమీకృత మత్స్య అభివృద్ధి పథకాన్ని అమలుచేసింది. 'నీలి విప్లవం', 'ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన' లాంటి కేంద్రప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసింది. గత ప్రభుత్వం అమలుపరిచిన ఉచిత చేపపిల్లల పంపిణీ పథకాన్ని అటకెక్కించాలని కాంగ్రెస్ సర్కారు కుట్ర చేస్తున్నది. అందులో భాగంగానే గతేడాది 50 శాతం చేపపిల్లలను మాత్రమే పంపిణీ చేసింది. రాష్ట్రంలోని 26,320 నీటివనరుల్లో 85.60 కోట్ల చేపపిల్లలు, 10 కోట్ల రొయ్యపిల్లలను వదిలేందుకుగానూ రూ.122 కోట్లు కేటాయించాలని మే నెలలోనే ప్రభుత్వానికి మత్స్యశాఖ అధికారులు ప్రతిపాదనలు సమర్పించారు. కానీ, రాష్ట్రప్రభుత్వం దీనిపై ఇప్పటికి స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో ఉచిత చేపపిల్లల పంపిణీ పథకాన్ని అమలు చేయడం సాధ్యం కాదని అధికారులు చేతులెత్తేసే పరిస్థితి తలెత్తింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మత్స్య రంగం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 'ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ఏర్పాటు చేస్తామని స్వయంగా రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోనూ ఈ హామీని పొందుపరిచారు. హామీ ఇచ్చిన రేవంత్ ఇవాళ మత్స్య శాఖ మంత్రిగా ఉన్నారు. ఆ హామీని అమలు చేయాలనే సోయి ముఖ్యమంత్రికి ఉన్నట్టు ఏ కోశానా కనిపించడం లేదు. అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు వివిధ వర్గాలకు అడ్డదిడ్డంగా హామీలు గుప్పించి మోసం చేసినట్టుగానే, మత్స్యకార కుటుంబాలను ఆయన మోసం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 08 - 06 - 2025

# 2వ తేదీన జన్మించిన వారి జీవితం ఎలా ఉంటుందో తెలుసా వారి క్యారెక్టర్ ఇదేనంట!





న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం.

1 / 5

సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు. సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు.




2 / 5

అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు. అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు.

3 / 5

అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట. అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట.

4 / 5

రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట. రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట.

# గృహ ప్రవేశం రోజు అస్సలే ఈ తప్పులు చేయకూడదంట చేస్తే అంతే ఇక






వ్యక్తులపై, కుటుంబంపై వాస్తు అనేది చాలా ఎఫెక్ట్ చూపిస్తుంటుంది. అందుకే వాస్తు బాగుండేలా చూసుకోవాలని చెబుతుంటారు. లేకపోతే చాలా కష్టాలు నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాస్తు శాస్త్ర నియమాలు సరిగ్గా పాటిస్తే మంచి ఫలితాలు పొందడమే కాకుండా, చాలా శుభప్రదంగా కూడా ఉంటుంది. కాబట్టి పండితులు తప్పకుండా వాస్తు నియమాలు పాటించాలని చెబుతుంటారు. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

1 / 5

గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు. గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు.

2 / 5

అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట. అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట.

3 / 5

అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు



తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట. అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట.

4 / 5

అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు. అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు.

# వర్షాకాలంలో ఈ ఆహారాన్ని తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది సుమా

వర్షాకాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యం. ఈ సీజన్‌లో ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం చాలా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వర్షాకాలంలో కొన్ని రకాల ఆహారపదార్థాలను తినవద్దు. ఎందుకంటే కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం వలనా ఆరోగ్యానికి హానికరమ. వర్షాకాలం ఆహ్లాదంగా, చల్లగా ఉంటుంది. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఇది బ్యాక్టీరియా , ఫంగస్ పెరుగుదల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వర్షాకాలంలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వర్షాకాలంలో కనిపించిన ప్రతిదీ తినడం సరైనది కాదు. కనుక వర్షాకాలంలో ఏ ఆహారపదార్థాలను తినకూడదో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. ఫుడ్ పాయిజనింగ్‌ను నివారించవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ అంటే ఏమిటి? ఫుడ్ పాయిజనింగ్ అనేది కలుషితమైన లేదా బ్యాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సాధారణ సమస్య. అదే సమయంలో ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది సాధారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, జ్వరం, బలహీనత వంటి సమస్యలను



కలిగిస్తుంది. వర్షాకాలం , వేసవి కాలంలో దీని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఎందుకంటే తేమ, వేడి కారణంగా బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. దీనిని ఎలా నివారించాలో నిపుణులు చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? వర్షాకాలంలో వాతావరణం మారుతుందని, దీనివల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఉంటాయని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ ఫరేహా షానమ్ అంటున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం తినవద్దు. పండ్లు లేదా వండని ఆహారాలను, పచ్చి వస్తువులు వంటి వాటిని తినే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి.

**మునగ విత్తనాలు ఇలా ట్రై చేయండి.. ఒత్తైన జుట్టు మీ సొంతం**

నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఫరేహా షానమ్ ఇంకా మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా పానీ పూరి, పుదీనా నీరు వంటి నీళ్ళు ఎక్కువగా ఉండేవి.. మారుతున్న వాతావరణంలో ఈ పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి, దీనివల్ల చర్మ అలెర్జీలు కూడా వస్తాయి. వీలైతే వర్షాకాలంలో ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని.. వీలైనంత వరకు నాన్-వెజ్‌కు దూరంగా ఉండాలని డైటీషియన్ ఫరేహా షానమ్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఏమి తినాలి? త్రాగాలి? వర్షాకాలంలో మీకు లేదా ఇంట్లో ఎవరికైనా ఫుడ్ పాయిజన్ అయితే తినే ఆహారంలో కొన్ని విషయాలను చేర్చుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. హెల్త్‌లైన్ ప్రకారం ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాల సమస్య ఏర్పడుతుంది. అప్పుడు శరీరంలో నీటి కొరత ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఎలక్ట్రోలైట్ , ద్రవ పదార్థాలను తీసుకోవాలి. దీనితో పాటు తక్కువ ఫైబర్, తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తినాలి. బియ్యం, అరటిపండు, సాదా బంగాళాదుంపలు, ఓట్ మీల్ వంటి వాటిని తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# డయాబెటిస్, అధిక బరువుకు చెక్ నెల రోజులు ఈ ఒక్కటి మానేస్తే చాలు!



ప్రతిరోజూ మనం తాగే టీ, కాఫీ నుండి తినే ప్రతి ఆహారం వరకు, చక్కెర ఒక భాగమైపోయింది. ఆధునిక ఆహారపు అలవాట్లలో మనం ఎక్కువగా తీసుకునే పదార్థం చక్కెర. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, అధికంగా చక్కెర వాడితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒక నెల రోజుల పాటు చక్కెరను పూర్తిగా మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఈ కథనంలో చూద్దాం. చక్కెరలో అధిక కేలరీలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతాయి. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరానికి అధిక కేలరీలు చేరవు. దీంతో బరువు తగ్గడం మొదలవుతుంది. ముఖ్యంగా, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గి, మీ శరీరం మరింత అందంగా మారుతుంది.

### చక్కెర జబ్బు ముప్పు తగ్గుతుంది

అధిక చక్కెర వాడకం ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చక్కెర జబ్బు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీంతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. చక్కెర జబ్బు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

### శక్తి స్థిరంగా ఉంటుంది

చక్కెర తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, ఇది త్వరగా అలసటను కూడా తెస్తుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరం సహజ శక్తి వనరులైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలపై ఆధారపడుతుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తి ఉంటుంది. రోజంతా అలసట లేకుండా ఉత్సాహంగా ఉండగలరు.

### చర్మ సమస్యలు తగ్గుతాయి

చక్కెర శరీరంలో వాపును పెంచుతుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు, చర్మం త్వరగా ముడతలు పడటం వంటి సమస్యలు వస్తాయి. ఒక నెల చక్కెరను తినకపోతే, చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. అంతేకాదు, చర్మంపై నూనె ఉత్పత్తి కూడా తగ్గుతుంది.

### మానసిక ఒత్తిడి తగ్గుతుంది

చక్కెర మెదడుకు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తుంది. కానీ, ఆ తర్వాత మానసిక ఒత్తిడిని, కోపాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీ నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఇది మీ మానసిక ఆరోగ్యాన్ని మరింత పెంపొందిస్తుంది.

### రక్తపోటు నియంత్రణలో ఉంటుంది

అధిక చక్కెర వాడకం రక్తపోటును పెంచుతుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

### పళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది

పళ్లు పుచ్చిపోవడానికి, పళ్లలో చీము పట్టడానికి చక్కెర ప్రధాన కారణం. ఒక నెల రోజుల పాటు చక్కెరను మానేస్తే, పళ్లలో బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. పళ్ల సమస్యలు కూడా తగ్గుతాయి. ఒక నెల చక్కెరను మానేయడం వల్ల మీ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన చర్మం, మంచి మానసిక స్థితి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటివి ఇందులో ఉన్నాయి. చక్కెరను మానేయడం సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రయోజనాలు చాలా గొప్పవి. కాబట్టి, మీ ఆహారంలో సహజమైన తీపిని చేర్చుకుని, చక్కెర వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.

# ఒత్తైన మెరిసే జుట్టు కావాలా మునగ విత్తనాలు ట్రై చేయండి ఎలా ఉపయోగించాలంటే



మునగాకు మునగ కాయ, మునగపువ్వులో మాత్రమే కాదు మునగ విత్తనాల్లో కూడా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా జుట్టు పెరిగేందుకు మునగ విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. జుట్టు పెరుగుదల కోసం రసాయనాలతో నిండిన ఉత్పత్తులతో విసిగిపోయివారు జుట్టు పెరుగుదల కోసం మునగ గింజలను ఉపయోగించండి. పురాతన ఆయుర్వేదంలో వీటిని జుట్టు పెరుగుదల కోసం ఉపయోగించేవారు. ఈ రోజు ఎలా వాటిని ఉపయోగించాలో తెలుసుకుందాం.. మునగ గింజలలో కూడా పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో జింక్, ఐరన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు %ూ, జు , జ% లు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యకరమైన జుట్టు, బలమైన జుట్టు కుదుళ్లకు కీలకమైనవి. జింక్ జుట్టు కుదుళ్ల మరమ్మత్తును చేస్తుంది. ఐరెన్ తల చర్మంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒమేగా-3లు జుట్టు పొడిబారడం తగ్గిస్తుంది. మోరింగ సీడ్ ఆయిల్ స్కాల్ప్ మసాజ్: మునగ గింజలు నూనె రూపంలో కూడా దొరుకుతుంది. ఇది జుట్టుకు అత్యంత ప్రభావవంతమైన నూనె. మునగ గింజల నూనె తేలికైనది, జిడ్డు లేనిది, యాంటీఆక్సిడెంట్లు, పోషకాలతో నిండి ఉంది. ఈ నూనెను ఎలా ఉపయోగించాలంటే రెండు టేబుల్ స్పూన్ల మునగ గింజల నూనెను వేడి చేయండి. జుట్టును విభాగాలుగా విడదీసి, నేరుగా నూనెను తలకు అప్లై చేయండి. రక్త ప్రసరణను పెంచడానికి 5-10 నిమిషాలు వృత్తాకారంగా సున్నితంగా మసాజ్ చేయండి. కనీసం 1 గంట లేదా రాత్రంతా అలాగే ఈ నూనెని ఉంచండి. తర్వాత తేలికపాటి షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేయడం వలన జుట్టు మందంగా ఒత్తుగా పెరుగుతుంది.

### నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఎముకలు బలహీనంగా ఉన్నాయా.. ఈ కూరగాయలను తినే ఆహారంలో చేర్చుకోండి..

మునగ గింజల హెయిర్ మాస్క్: మునగ గింజల పొడిని ఉపయోగించడం వల్ల నిస్తేజంగా, పెళుసుగా ఉండే జుట్టు కుదుళ్ళను పునరుద్ధరించవచ్చు. జుట్టులోని తేమ సమతుల్యతను పునరుద్ధరించవచ్చు. ఎలా ఉపయోగించాలంటే .. 2 టేబుల్ స్పూన్ల మునగ గింజల పొడి, 1 టేబుల్ స్పూన్ కలబంద జెల్ లేదా పెరుగు, 1 టేబుల్ స్పూన్ తేనె తీసుకుని దీనిలో కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ వేసుకుని వీటన్నిటిని మెత్తని పేస్ట్‌లా కలపండి. ఈ మిశ్రమాన్ని తలకు.. జుట్టు పొడవునా సమానంగా అప్లై చేయండి. తర్వాత 30-45 నిమిషాలు అలాగే ఉంచండి. అనంతరం జుట్టుని చల్లటి నీరు, తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. .. ఖాళీ కడుపుతో ప్రతిరోజూ 1-2 విత్తనాలతో ప్రారంభించండి. వాటిని పచ్చిగా తినండి లేదా గోరువెచ్చని నీటితో వేసుకుని తెసుకోండి. అంతేకాదు మునగ విత్తనాలను చూర్ణం చేసి స్మూతీలు, సూప్‌లు లేదా సలాడ్‌లకు కూడా జోడించవచ్చు. ఇలా తీసుకోవడం వలన కాలక్రమేణా పోషకాల శోషణ, హార్మోన్ల సమతుల్యత , రక్త ప్రసరణను పెంచుతుంది,ఇవన్నీ జుట్టు పెరుగుదలకు కీలకమైనవి. హెచ్చరిక: మునగ గింజలు శక్తివంతమైనవి. తక్కువ పరిమాణంలో ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించండి, ముఖ్యంగా గర్భవతి లేదా మందులు తీసుకునేవారు తప్పని సరిగా వైద్య సలహా తీసుకోవాలి. జుట్టు పెరుగుదల కోసం ఎలా జుట్టు సంరక్షణ దినచర్యలో భాగంగా మునగ గింజలను చేర్చుకోవడం వలన బలమైన, ఆరోగ్యకరమైన జుట్టును పొందడానికి సహజమైన, ఖర్చుతో కూడుకున్న మార్గం. మునగ గింజల నూనెను రాసుకున్నా, మాస్క్ తయారు చేసుకున్నా, స్మూతీలుగా తీసుకున్నా ఫలితం కనిపించాలంటే విడవకుండా 4-6 వారాల ఉపయోగించాలి. అప్పుడే తగిన ఫలితం కనిపిస్తుంది.

# బంగారం బాటలో వెండి..

# రికార్డు స్థాయిలోధరల పెరుగుదల




భారతదేశంలో బంగారానికి ఎంత ప్రాముఖ్యం ఉంటుందో? వెండికి కూడా అంతే ప్రాముఖ్యం ఉంటుంది. ముఖ్యంగా పూజాసామగ్రికి చాలా మంది వెండిని కొనుగోలు చేస్తూ ఉంటారు. అయితే వెండి కూడా పెట్టుబడి కింద చూడాలని నిపుణులు ఎప్పటి నుంచో చెబుతున్నారు. గత కొద్ది రోజులుగా వెండి ధర కూడా బంగారం మాదిరి కొత్త రికార్డులను సృష్టిస్తుంది. ఇటీవల ఎంసీఎక్స్‌లో వెండి ధరలు రికార్డు గరిష్టాన్ని తాకాయి. దాదాపు 3.5 శాతం పెరిగి కిలోకు రూ. 1,05,000 కు చేరుకున్నాయి, అయితే ప్రపంచ ధరలు 12 సంవత్సరాల గరిష్ట స్థాయి అయిన ఔన్సుకు 34.90 డాలర్లకు చేరుకున్నాయి. బలమైన పెట్టుబడిదారుల డిమాండ్, బలహీనపడుతున్న డాలర్, పెరిగిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఈవీ, సౌర రంగాల నుంచి పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్ ఈ స్థాయి పెరుగుదలకు కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. జూన్ ప్రారంభంలో బంగారంతో పాటు వెండి కూడా ప్రధాన సాంకేతిక నిరోధక స్థాయిలను అధిగమించడంతో మార్కెట్ సెంటిమెంట్‌లో మార్పు కనిపించిందని వివరిస్తున్నారు. రెండు సంవత్సరాల తర్వాత యూఎస్ డాలర్ కనిష్ట స్థాయికి చేరుకోవడంతో పాటు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, పునరుద్ధరించిన వాణిజ్య యుద్ధ ఆందోళనలు కూడా విలువైన లోహాల ర్యాలీకి ఆజ్యం పోస్తున్నాయని నిపుణులు వివరిస్తున్నారు. బంగారం-వెండి నిష్పత్తి 107 నుంచి 95కి బాగా పడిపోయిందని బలమైన వృద్ధి సామర్థ్యంతో సాపేక్షంగా తక్కువ విలువ కలిగిన ఆస్తిగా బంగారం కంటే వెండికి పెట్టుబడిదారులు ప్రాధాన్యత పెరుగుతున్నట్లు సూచిస్తుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా వెండి ధరలు దీపావళి నాటికి రూ.1,20,000 చేరుకోవచ్చుని వివరిస్తున్నారు. ఆర్థిక అనిశ్చితి పెరగడం, సేవల రంగంలో సంకోచం, మార్చి 2023 తర్వాత అత్యంత నెమ్మదిగా ప్రైవేట్ ఉద్యోగాల వృద్ధి వంటి కారణాలు నేపథ్యంలో గురువారం బంగారం ధరలు కూడా పెరిగాయి. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.91,300 మరియు 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.99,600 వద్ద ఉంది. మూడు శాతం జీఎస్టీతో బంగారం ధరలు ముంబైలో 10 గ్రాములకు రూ.1 లక్షను తిరిగి చేరుకుని రూ.1,02,588 వద్ద ఉన్నాయి. గత కొన్ని నెలల్లో అద్భుతమైన పురోగతి తర్వాత బంగారం ధరలు రాబోయే రెండు నెలల్లో 12-15% తగ్గవచ్చని వివరించడం గమనార్హం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారం, వెండి పెట్టుబడుల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ఐపీఓల బాట పడుతున్న కంపెనీలు..

# నిధుల సమీకరణే ప్రధాన లక్ష్యం




ఇటీవల కాలంలో చాలా భారత కంపెనీలు తమ వ్యాపార విస్తరణ చేపట్టాలని కోరుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో నిధుల సమీకరణకు ఐపీఓ (ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్) మాత్రమే మంచి నిర్ణయమని భావిస్తున్నారు. ఐపీఓ ద్వారా నిధుల సమీకరణకు సెబీ (ఎస్ఈబీఐ)కు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఓ బాట పట్టే కంపెనీల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇటీవల ఐపీఓలకు వెళ్లే కంపెనీల సంఖ్య కొద్దిగా మందగించింది. ఈ నేపథ్యంలో ఆరు సంస్థలు రూ. 20,000 కోట్ల వరకు సమీకరించడానికి అనుమతించిన తర్వాత ఐపీఓ మార్కెట్‌కు మార్కెట్ నియంత్రణ సంస్థ నుంచి బూస్టర్ డోస్ లభించింది. ఇందులో హెచ్‌డీబీ ఫైనాన్షియల్ (రూ. 12,500 కోట్లు), డోర్ఫ్ కేటల్ కెమ్స్ (రూ. 5,000 కోట్లు), విక్రమ్ సోలార్ (రూ. 1,500 కోట్లు)తో పాటు మరో మూడు కంపెనీలు ఉన్నాయి. ఈ అనుమతులతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నుంచి అనుమతి పొందిన 72 కంపెనీల ఐపీఓల నిధుల సమీకరణ రూ. 1.4 లక్షల కోట్లకు చేరుకుందని ఇటీవల వెల్లడైన డేటా ప్రకారం తెలుస్తోంది. అలాగే మరో 68 కంపెనీలు రూ. 95,000 కోట్ల వరకు సేకరించడానికి సెబీ ఆమోదం కోసం వేచి ఉన్నాయి. మొత్తం మీద 140 సంస్థలు రూ. 2.35 లక్షల కోట్ల వరకు సేకరించవచ్చు. మార్చి, ఏప్రిల్ నెలల్లో కొంత ప్రశాంతత కనిపించిన తర్వాత మే నెలలో %ఖూూ% కార్యకలాపాలు కొంత ఊపందుకున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. దీనివల్ల కంపెనీలు మరిన్ని ఇష్యూలతో ముందుకు రావడానికి విశ్వాసం కలిగిందని స్పష్టం చేస్తున్నారు. ఇటీవల జాబితాలో కొన్ని ప్రముఖ కంపెనీలు ఉండడం విశేషం. ఏథర్ ఎనర్జీ, ఏజిస్ వోపాక్ టెర్మినల్స్, స్కాన్ బెంగళూరు, స్కోడా ట్యూబ్స్ వంటి కంపెనీలు ఇష్యూ సైజులను 15-30 శాతం తగ్గించుకున్నాయి. అయితే ఆయా కంపెనీ లిస్టింగ్ లాభాలు కూడా అద్భుతంగా లేవు. ఉదాహరణకు ఏథర్ ఎనర్జీ లిస్టింగ్‌లో 2.18 శాతం ఎక్కువగా లిస్టింగ్ చేయగా, ఏజిస్ వోపాక్, స్కాన్ బెంగళూరు రెండూ 6 శాతం తగ్గింపుతో లిస్టింగ్ చేశాయి. స్కోడా ట్యూబ్స్ ఫ్లాట్‌గా లిస్టింగ్ చేసింది. అలాగే వీటి పనితీరు 2025 ఆర్థిక సంవత్సరంలో లో కనిపించిన 30 శాతం బేసి లిస్టింగ్ లాభాలకు చాలా దూరంగా ఉంది. మార్కెట్‌ను స్థిరీకరించడంతో పాటు దేశీయ, విదేశీ పెట్టుబడిదారుల నుంచి వచ్చే పెట్టుబడులను గ్రహించడంలో ఐపీఓ సరఫరా ముఖ్యమైన పాత్ర పోషించిందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో పేలవమైన పనితీరును దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌కు ఏదో ఒక రకమైన ఉత్ప్రేరకం అవసరమని వివరిస్తున్నారు. ముఖ్యంగా పెట్టుబడిదారులలో పెట్టుబడులపై ఉత్సాహం కొరవడిందని, చాలా ఐపీఓల్లో పెట్టుబడి కూడా లివరేజ్ ద్వారా జరుగుతుంది కాబట్టి ఖర్చు ప్రయోజనం పెట్టుబడిదారుడిలోనే ఉండాలని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో రఫేల్ తయారీ

హైదరాబాద్‌లో రఫేల్ యుద్ధ విమాన ఫ్యూజ్‌లాజ్‌ల తయారీ

ఫ్రాన్స్‌కు చెందిన డసో ఏవియేషన్‌తో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఒప్పందం

ఫ్రాన్స్ బయట రఫేల్ భాగాల తయారీకి ఇదే తొలి కేంద్రం

తెలంగాణ విమాన తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం



భారత రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. ఫ్రాన్స్‌కు చెందిన ప్రఖ్యాత డసో ఏవియేషన్ సంస్థ యొక్క రఫేల్ యుద్ధ విమానాల ప్రధాన భాగాలైన ఫ్యూసిలేజ్‌లు ఇకపై హైదరాబాద్‌లో తయారు కానున్నాయి. ఈ మేరకు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏఎస్ఎల్), డసో ఏవియేషన్ మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి వెల్లడించారు.రఫేల్ యుద్ధ విమానాల తయారీకి సంబంధించి ఫ్రాన్స్ వెలుపల ఇటువంటి అత్యాధునిక విడిభాగాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి. ఈ ఒప్పందం ద్వారా రఫేల్ యుద్ధ విమానాలకు అవసరమైన ఫ్యూసిలేజ్‌లను హైదరాబాద్‌లోని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఉత్పత్తి చేయనుంది. ఈ పరిణామం తెలంగాణలో విమాన తయారీ పరిశ్రమ విస్తరణకు, దేశీయ సంస్థలు తమ తయారీ సామర్థ్యాన్ని మరింత ఉన్నతస్థాయికి తీసుకువెళ్లడానికి దోహదపడుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రపంచ రక్షణ ఉత్పత్తుల సరఫరా వ్యవస్థలో భారత్ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోనుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**రక్షణ ఎగుమతులలో భారత్ ప్రగతి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రక్షణ ఎగుమతులు గణనీయంగా వృద్ధి చెందాయని కిషన్ రెడ్డి తెలిపారు. 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ. 686 కోట్లుగా ఉన్న రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు 2024-25 నాటికి రూ. 23,622 కోట్లకు చేరాయని ఆయన వివరించారు. ప్రస్తుతం భారత్ 80కి పైగా దేశాలకు రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోందని, ఇది దేశానికి గర్వకారణమని అన్నారు.

**దిగుమతుల నుంచి ఎగుమతుల వైపు ప్రస్థానం**

“ఒకప్పుడు మనం దిగుమతి చేసుకునేవాళ్ళం, కానీ ఇప్పుడు మనమే తయారు చేస్తున్నాం, మనమే ఎగుమతి చేస్తున్నాం” అంటూ భారత్ సాధిస్తున్న ప్రగతిని కిషన్ రెడ్డి కొనియాడారు.

## ఆ జీఎస్టీ శ్లాబ్ విషయంలో కేంద్రం

# కీలక నిర్ణయం ఆ వస్తువుల ధరల తగ్గింపు




మార్కెటింగ్ రంగంలోని వారికి జీఎస్టీ అంటే పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. ముఖ్యంగా వివిధ రకాల పన్నులన్నింటినీ ఒకే రకమైన పన్ను విధానంలోకి తీసుకొచ్చి వేసే పన్నును జీఎస్టీ అంటారు. దేశంలో విక్రయించే వివిధ వస్తువుల వివిధ శాతాలతో జీఎస్టీ విధిస్తారు. అయితే 12 శాతం శ్లాబ్ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జీఎస్టీలో 12 శాతం పన్ను స్లాబ్‌ను తొలగించే ప్రణాళికను జీఎస్టీ కౌన్సిల్ త్వరలో పరిశీలించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ శ్లాబ్ నాలుగు నుంచి మూడుకు తగ్గించవచ్చని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు జూన్-చివరిలో లేదా జూలైలో కౌన్సిల్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో 12 శాతం శ్లాబ్ గురించి జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతన రాష్ట్ర ఆర్థిక మంత్రులతో కూడిన కౌన్సిల్ ఆదాయ తటస్థతను కొనసాగిస్తూ 12 శాతం స్లాబ్‌ను తొలగించడం ద్వారా రేట్లను తగ్గించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జీఎస్టీ విధానంలో ప్రధానంగా నాలుగు పన్ను శ్లాబులు ఉన్నాయి, 5%, 12%, 18%, 28%. అయితే దీంతో పాటు ఆభరణాలపై కూడా 3 శాతం ఉంది. చాలా మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, నిపుణులు, జీఓఎం ప్రతినిధులు 12 శాతం %+ూు% స్లాబ్‌ను తొలగించే ప్రణాళికను సమర్థించారు. ఈ శ్లాబ్ కిందకు వచ్చే వస్తువులను 5 శాతం లేదా 18 శాతానికికి మార్చవచ్చని నివేదికల్లో స్పష్టం అవుతుంది. ముఖ్యంగా రోజువారీగా ఉపయోగించే సామూహిక వినియోగ వస్తువులను 5 శాతం పన్ను స్లాబ్‌కి మార్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

**జూన్ 30 వరకే అవకాశం.. ఈ పని చేయకుంటే రేషన్ కార్డు రద్దు!**

భారతదేశంలో డ్రైవింగ్ లైసెన్స్ ఎలా పొందాలి? అర్హతలు, నిబంధనలు ఏంటి

రూ.1,244 కోట్ల కుంభ కోణం.. తన్మయ్ శర్మ అరెస్ట్.. ఇంతకీ ఇతనెవరు?

బక్రీద్ రోజు బ్యాంకులకు సెలవు ఉంటుందా..?

ఈ సేవలపై పన్ను తగ్గింపు

ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాలు అంటే వెన్న, నెయ్యి, జున్ను, పండ్ల రసాలు, జామ్‌లు, జెల్లీలు, నమ్కీన్లు (భుజియాతో సహా) వంటి వాటి ధరలు తగ్గే అవకాశం ఉంది.

**డ్రై ఫ్రూట్స్ అంటే బాదం, ఖర్జూరం, ఇతర డ్రై ఫ్రూట్స్ ధరలు తగ్గే అవకాశం**

పండ్ల రసం ఆధారిత పానీయాలు, ప్యాక్ చేసిన కొబ్బరి నీళ్లు.

గొడుగులు, నిర్దిష్ట గృహోపకరణాలు, చెరకు లేదా కలపతో చేసిన ఫర్నిచర్.

జనపనార లేదా పత్తితో చేసిన పెన్సిళ్లు, క్రేయాన్లు, హ్యాండ్‌బ్యాగులు, షాపింగ్ బ్యాగులు.

రూ.1000 కంటే తక్కువ ధరతో ఉండే పాదరక్షల ధరలు

డయాగ్నస్టిక్ కిట్లు

నిర్మాణ సామగ్రి అంటే పాలరాయి, గ్రానైట్ బ్లాక్స్‌లు

వీటి ధరలు పెరిగే అవకాశం

రూ.7500 వరకు ఉండే హోటల్ వసతి ధరలపై 18 శాతం శ్లాబ్ విధింపు

ఎకనామిక్ తరగతుల్లో విమానాల టిక్కెట్ల ధరలు

కొన్ని నిర్దిష్ట నిర్మాణ పనులు.

కొన్ని రకాల మల్టీమోడల్ రవాణా సేవలు.

కొన్ని రకాల వృత్తిపరమైన, సాంకేతిక, వ్యాపార సేవలు

## క్రెడిట్‌కార్డు హోల్డర్స్‌కు ఆ రెండు

# బ్యాంకుల షాక్ కీలక నియమాల మార్పు




బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ నేపథ్యంలో లావాదేవీల విషయంలో కీలక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా వివిధ కార్డుల ద్వారా చేసే లావాదేవీల సంఖ్య పెరిగింది. ఉద్యోగస్తుల ఎక్కువగా క్రెడిట్ కార్డులను వాడడం పరిపాటిగా ఉంది. అయితే ఇటీవల ఓ రెండు బ్యాంకులు క్రెడిట్ కార్డు హోల్డర్స్‌కు షాక్ ఇచ్చాయి. వచ్చే నెల నుంచి కీల నియమాలు మారతాయని ప్రకటించాయి. భారతదేశంలో ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకులుగా ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులు తమ క్రెడిట్ కార్డు వినియోగదారులకు కీలక విషయాలను తెలిపాయి. ఈ బ్యాంకుల క్రెడిట్ కార్డ్ కలిగి ఉంటే జూలై 1, 2025 నుంచి నియమాలు మారతాయని వివరించాయి. ఆయా మార్పుల గురించి మరిన్ని వివరాలను చూద్దాం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు నిబంధనలు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆన్‌లైన్ గేమింగ్, వాలెట్ లోడ్‌లు, బీమా లావాదేవీలపై రివార్డ్ పాయింట్లకు సంబంధించిన ఛార్జీలను సవరిస్తోంది. ఈ అప్‌డేట్స్ మీరు మీ క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగించే విధానాన్ని ప్రభావితం చేయవచ్చు. మీరు ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై నెలకు రూ.10,000 కంటే ఎక్కువ ఖర్చు చేస్తే ఆ మొత్తంపై 1 శాతం రుసుము వసూలు చేస్తారు. అయితే మీరు ఎంత ఖర్చు చేసినా ఈ రుసుము నెలకు రూ.4,999కి పరిమితం చేశారు. అలాగే క్రెడిట్ కార్డును వినియోగించి థర్డ్-పార్టీ వాలెట్‌కి (పేటీఎం, మొబిక్విక్, ఫ్రీచార్జ్, లేదా ఓలా మనీ వంటివి) ఒక నెలలో రూ. 10,000 కంటే ఎక్కువ యాడ్ చేస్తే ఆ మొత్తం లావాదేవీ మొత్తానికి 1 శాతం రుసుము కూడా వసూలు చేస్తారు. మీ యుటిలిటీ బిల్లు చెల్లింపులు నెలకు రూ. 50,000 దాటితే మొత్తం ఖర్చుపై 1 శాతం ఛార్జ్ చేస్తాయి. అయితే బీమా చెల్లింపులు ఎటువంటి అదనపు రుసుమును వసూలు చేయవు. అలాగే అద్దె చెల్లింపులపై 1 శాతం రుసుము మునుపటిలాగే కొనసాగుతుంది. రూ. 15,000 కంటే ఎక్కువ ఇంధన ఖర్చులకు, 1 శాతం రుసుము వర్తిస్తుంది, కానీ గరిష్ట రుసుము రూ. 4,999కి పరిమితం చేస్తారు. ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు నిబంధనలు ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవా ఛార్జీలు, వినియోగ నిబంధనలను కూడా నవీకరించింది. నగదు డిపాజిట్లు, చెక్కులు, డిమాండ్ డ్రాఫ్ట్‌లు, పే ఆర్డర్ లావాదేవీల కోసం కస్టమర్లు ఇప్పుడు డిపాజిట్ చేసిన ప్రతి రూ.1,000కి రూ.2 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. కనీస ఛార్జీ రూ.50, గరిష్ఠంగా రూ.15,000 ఉంటుంది. గతంలో రూ.10,000 వరకు డిపాజిట్‌లకు రూ.50, పెద్ద మొత్తాలకు రూ.1,000కి రూ.5 చొప్పున వసూలు చేసేవారు. ఏటీఎం ఛార్జీలు కూడా పెరిగాయి. ఇతర బ్యాంకుల ఏటీఎంలలో మూడు ఉచిత లావాదేవీల తర్వాత ఐసీఐసీ ఆర్థిక లావాదేవీలకు రూ.23 మరియు ఆర్థికేతర లావాదేవీలకు రూ.8.50 వసూలు చేస్తుంది. అప్‌డేటెడ్ విధానం ప్రకారం గత త్రైమాసికంలో కనీసం రూ. 75,000 ఖర్చు చేసిన ఐసీఐసీఐ క్రెడిట్ కార్డ్ హోల్డర్లు మాత్రమే తదుపరి మూడు నెలల పాటు ఉచిత దేశీయ విమానాశ్రయ లాంజ్ యాక్సెస్‌కు అర్హత ఉంటుంది.

## ఐఫోన్ లవర్స్‌కి అదిరిపోయే న్యూస్ మార్కెట్‌లోకి

# ఆపిల్ 17 సిరీస్ వస్తున్నాయ్! ధరెంతో తెలుసా



ఆపిల్ ఐఫోన్.. కొందరికి ఇదో డ్రీమ్ ఫోన్.. అధునాతన సాంకేతికత, భద్రత, ఫ్యాషన్ కి నిదర్శనమైన లగ్జరీ ఫోన్ ఆపిల్ 16 సిరీస్ తో మార్కెట్ లో ఇప్పటి వరకు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు ఆపిల్ నాలుగు కొత్త మోడల్స్ తో ఐఫోన్ 17 సిరీస్ ఫోన్లు మార్కెట్‌లోకి విడుదల చేయబోతుంది. ఐఫోన్ 17, ఐఫోన్ 17 ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మాక్స్ మోడళ్లను సెప్టెంబర్ 2025లో లాంచ్ చేయనుంది. ఈ సిరీస్ భారతదేశంలో ఎంతో ఆసక్తిని రేకెత్తిస్తోంది.. ఆపిల్ సాంప్రదాయం ప్రకారం.. ఐఫోన్ 17 సిరీస్ సెప్టెంబర్ 11 నుంచి 13 మధ్య విడుదల కానుందని లీక్స్ సూచిస్తున్నాయి. ప్రీ-ఆర్డర్లు లాంచ్ తర్వాత వెంటనే ప్రారంభమవుతాయి. అంటే సెప్టెంబర్ చివరి నాటికి ఈ ఫోన్లు మార్కెట్లో అందుబాటులోకి రానున్నాయి. అందిన సమాచారం ప్రకారం ఐఫోన్ 17 ధర భారత్‌లో సుమారు రూ.89,990 నుంచి ప్రారంభం కానుంది. ఐఫోన్ 17 ఎయిర్ ధర రూ.90,000 నుంచి రూ.1,19,999 వరకు ఉండవచ్చు. ఐఫోన్ 17 ప్రో ధర రూ.1,29,999, ఐఫోన్ 17 ప్రో మాక్స్ ధర రూ.1,44,900 నుంచి రూ.1,69,990 వరకు ఉండవచ్చని అంచనా. ఈ ధరలు డిజైన్ అప్‌గ్రేడ్‌లు ఇంపోర్ట్ టాక్స్‌ల కారణంగా కొంత ఎక్కువగా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఐఫోన్ 17 మరియు ఐఫోన్ 17 ఎయిర్ మోడళ్లలో ఆపిల్ కొత్త %ూ%19 చిప్‌సెట్ ఉపయోగించబడుతుందని, అయితే ఐఫోన్ 17 ప్రో మరియు ప్రో మాక్స్ మోడళ్లలో మరింత శక్తివంతమైన %ూ%19 ప్రో చిప్‌సెట్ ఉంటుందని ఊహాగానాలు ఉన్నాయి. ఈ చిప్‌సెట్‌లు 3%ఆర్కిటెక్చర్‌పై ఆధారపడి ఉంటాయి. ఇది అద్భుతమైన పనితీరు మరియు బ్యాటరీ సామర్థ్యాన్ని అందిస్తుంది. ప్రో మోడళ్లలో 12%, స్టాండర్డ్ మోడళ్లలో 8% ఉండవచ్చని సమాచారం. డిస్‌ప్లేలో ఈ సారి అన్ని ఐఫోన్ 17 మోడళ్లు 120% ప్రోమోషన్ డిస్‌ప్లేలతో వస్తాయని లీక్స్ సూచిస్తున్నాయి, ఇది గతంలో కేవలం ప్రో మోడళ్లకు మాత్రమే పరిమితమైంది. ఐఫోన్ 17 ఒక 6.3-ఇంచ్ సూపర్ రెటీనా డిస్‌ప్లేను, ఐఫోన్ 17 ఎయిర్ 6.6-ఇంచ్ డిస్‌ప్లేను, ఐఫోన్ 17 ప్రో మాక్స్ 6.9-ఇంచ్ డిస్‌ప్లేను కలిగి ఉండవచ్చు. ఐఫోన్ 17 ఎయిర్ 5.5%ఎఎ% మందంతో అత్యంత సన్నని ఐఫోన్‌గా నిలవనుంది. అలాగే టెక్నాలజీతో ఆల్వేస్-ఆన్ డిస్‌ప్లే ఫీచర్ కూడా అందుబాటులో ఉంటుందని అంచనా. కెమెరా ఫీచర్లు ఐఫోన్ 17 సిరీస్‌లో కెమెరా అప్‌గ్రేడ్‌లు ఆకర్షణీయంగా ఉండనున్నాయి. అన్ని మోడళ్లలో 24%పీూ% ఫ్రంట్ కెమెరా, 48% రియర్ కెమెరా సెటప్ ఉండవచ్చు. ప్రో మోడళ్లలో 48% టెలిఫోటో లెన్స్ హైబ్రిడ్ రియర్ ప్యానెల్ డిజైన్ ఉంటాయని ఊహాగానాలు ఉన్నాయి. అదనంగా, ఆపిల్ యొక్క కొత్త 5% మోడెమ్ , వై-ఫై 7 సపోర్ట్‌తో కనెక్టివిటీ మెరుగవుతుంది. ఐఫోన్ 17 సిరీస్ ఆపిల్ అభిమానులకు కొత్త డిజైన్, అధునాతన టెక్నాలజీ అద్భుతమైన పనితీరును అందించనుందని సమాచారం..ఆపిల్ అధికారిక ప్రకటనతో రానున్న రోజుల్లో ఆపిల్ 17 సిరీస్ గురించి మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 08 - 06 - 2025



## బడ్జెట్ చెప్తే ఐటీ వాళ్లు మా ఆఫీస్‌కి వస్తారు

మంచు విష్ణు హీరోగా నటించి, భారీ బడ్జెట్‌తో నిర్మించిన సినిమా 'కన్నప్ప'. ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. కొన్నిరోజుల క్రితం ఈ మూవీకి సంబంధించిన హార్డ్ డిస్క్ దొంగతనానికి గురవడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయింది. అది దొరికిందా లేదా అనేది పక్కనబెడితే విష్ణు ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టేశాడు. ఈ క్రమంలోనే తెలుగులో రౌండ్ టేబుల్ పేరుతో ఓ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఇందులో కన్నప్ప బడ్జెట్ గురించి ఆసక్తికర విషయాల్ని వెల్లడించాడు. కన్నప్ప సినిమాకు బడ్జెట్ ఎంతయిందని ఇంటర్వ్యూయర్ అడగ్గా.. కచ్చితంగా మూడంకెల ఖర్చు అయిందని విష్ణు చెప్పుకొచ్చాడు. అయితే రూ.100 కోట్లు అయిందా? రూ.200 కోట్లు అయిందా? అని మరోసారి అడగ్గా.. ఈ ఏడాది ఇప్పటికే రిలీజైన చిత్రాల కంటే తమ 'కన్నప్ప' ఎక్కువని పేర్కొన్నాడు. అలానే ఈ ఏడాదిలోనే విడుదలయ్యే పవన్ కల్యాణ్ 'ఓజీ' కంటే తమ మూవీ బడ్జెట్ ఎక్కువని క్లారిటీ ఇచ్చాడు. ఎంతో చెబితే ఐటీ వాళ్లు.. తన ఆఫీస్‌కి వస్తారు? ఎందుకు ఈ గొడవ? అని విష్ణు చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కన్నప్ప సినిమా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని గతంలో చెప్పిన మంచు విష్ణు.. గత కొన్నేళ్లుగా ఈ మూవీపైనే ఉన్నాడు. ఇందులో మంచు విష్ణు హీరో కాగా.. ప్రభాస్, మోహన్ లాల్, మోహన్ బాబు, కాజల్ తదితర స్టార్స్ ఇందులో నటించారు. దీంతో మూవీపై కాస్తంత బజ్ ఉంది. కానీ చాన్నాళ్ల క్రితం టీజర్ రిలీజైనప్పుడు మాత్రం కాస్త గట్టిగానే ట్రోలింగ్ వచ్చింది. కానీ తర్వాత మరో టీజర్ విడుదల చేసినప్పుడు మాత్రం అది కాస్త తగ్గిందని చెప్పొచ్చు. మరికొన్ని రోజుల్లో థియేటర్లలోకి రానున్న 'కన్నప్ప'.. విష్ణు కెరీర్‌ని ఎలా మారుస్తుందో చూడాలి?

## మైత్రీ మూవీ మేకర్స్ '8 వసంతాలు' నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

టాలీవుడ్ యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం '8 వసంతాలు  దాదాపు 7 సంవత్సరాల తర్వాత మెగాఫోన్ పట్టిన ఈ దర్శకుడు ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. '8 వసంతాలు సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తుండగా.. ఈ సినిమాలో మ్యాడ్ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న అనంతిక సనిల్ కుమార్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి 2వ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. జూన్ 7న మధ్యాహ్నం 3:33 గంటలకు ఈ మూవీ నుంచి రెండవ టీజర్‌ను పంచుకోబోతున్నట్లు మైత్రీ ప్రకటించింది. ఇక ఈ సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రంలో అనంతిక సనీల్ కుమార్ శుద్ధి అయోధ్య అనే మార్షల్ ఆర్ట్స్ యోధురాలిగా కనిపించబోతుంది. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 365 రోజులని అంకెలతో కొలిస్తే ఒక సంవత్సరం%ా% అదే అనుభవాలతో కొలిస్తే ఒక వసంతం. 8 వసంతాలు అంటే '8 స్ప్రింగ్స్' ఇది 8 సంవత్సరాల కాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం, ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని ఎక్స్ ఫ్లోర్ చేయనుంది.






## హరిహర వీరమల్లు వాయిదా.. దానివల్లే ఆలస్యమన్న నిర్మాత

జూన్‌లో రిలీజవుతున్న పెద్ద సినిమాల్లో హరిహర వీరమల్లు  ఒకటి. జూన్ 12న ఈ మూవీ విడుదల కావాల్సి ఉంది. కానీ అది అయ్యే పనిలా కనిపించడం లేదని చాలారోజులగా ప్రచారం జరుగుతోంది. చివరకు అదే నిజమైంది. ఇప్పటికే పలుమార్లు సినిమాను పోస్ట్‌పోన్ చేసిన చిత్రబృందం తాజాగా మరోసారి మూవీని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాత ఏ.ఎం రత్నం వెల్లడించాడు.

వాయిదా తప్పట్లేదు

జూన్ 12న సినిమా మీ ముందుకు తీసుకురావడానికి ఎంతగానో ప్రయత్నించినప్పటికీ అది కుదర్లేదని పేర్కొన్నాడు. తప్పనిసరి పరిస్థితుల్లో వాయిదా వేయక తప్పడం లేదన్నాడు. హరిహర వీరమల్లును మరింత గొప్పగా మలచాలన్నదే తమ ప్రయత్నం అని, ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నామని వివవరణ ఇచ్చాడు. దీనికోసమే మరికాస్త సమయం అవసరమవుతుందని, అందరి ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చాడు.

ఎప్పటికీ గుర్తుండిపోయేలా..

ప్రతి దృశ్యం ఆశ్చర్యపరిచేలా, ప్రతి శబ్దం ప్రతిధ్వనించేలా, ప్రతి సన్నివేశం ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నాడు.. త్వరలో ట్రైలర్‌తోపాటు కొత్త విడుదల తేదీ ప్రకటిస్తాం అని తెలిపాడు. హరిహర వీరమల్లు సినిమాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



## బాహుబలి రీరిలీజ్.. రెండు పార్ట్‌లని ఒక్క పార్ట్‌గా ..

ప్రస్తుతం రీరిలీజ్‌ల ట్రెండ్ టాలీవుడ్ చాలా ఎక్కువైంది. పాత సినిమాలని ప్రత్యేక సందర్భాలలో రిలీజ్ చేస్తూ ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు తెలుగు సినిమాను ప్రపంచ వ్యాప్తి చేసిన బాహుబలి సినిమాని కూడా రీరిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మధ్య మహేష్ బాబు ఖలేజా రీరిలీజ్ చేయగా, ఈ మూవీకి భారీ స్పందన వచ్చింది. ఆ సినిమా సుమారు రూ.10 కోట్ల కలెక్షన్లను అందుకొని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పటికీ ఖలేజా థియేటర్లలో ఆడుతుంది.అంతక ముందు ప్రభాస్ వర్షం సినిమా రాగా, దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే బాహుబలి సినిమాను కూడా రీరిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభాస్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన బాహుబలి ఫ్రాంచైజ్ రెండు భాగాలుగా విడుదలై, ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాల క్రేజ్ ఇప్పటికీ ఏ మాత్రం తగ్గలేదు.బాహుబలి సినిమాల రీరిలీజ్ చేస్తే బాగుంటుందని పలు సందర్భాలలో ఫ్యాన్స్ తమ అభిప్రాయాలు చెప్పుకొచ్చారు. బాహుబలి సినిమాలను అక్టోబర్ 2025లో థియేటర్లలో రీ రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.అయితే ఫ్యాన్స్ కోసం టీమ్ ఓ ప్లాన్ వేసింది. బాహుబలి రెండు భాగాలను కలిపి ట్రిమ్డ్ వెర్షన్‌గా ప్రేక్షకుల ముందుకు తెచ్చే ఆలోచన చేస్తున్నారట. ఈ నిర్ణయం సినిమాను కొత్తగా అనుభవించాలనుకునే ప్రేక్షకులకు మరింత వినోదం అందిస్తుంది. బాహుబలి రెండు పార్టుల్లోని అనవసర సీన్స్ ను తీసేసి, బాగా ఇంట్రెస్టింగ్ ఎపిసోడ్స్ ను మాత్రమే ఉంచి ఓ భాగంగానే రిలీజ్ చేయాలని చూస్తున్నారట. ఇప్పటికే ఎడిటింగ్ వర్క్ను కూడా మొదలుపెట్టారని అంటున్నారు. ఈ వార్తలు నిజమైతే బాహుబలిని ఒకే కథగా ప్రేక్షకులకి ముందుకు వచ్చి రీరిలీజుల్లో కూడా ట్రెండ్ సృష్టించడం ఖాయం అంటున్నారు. బాహుబలి సినిమా తరువాత టాలీవుడ్ పేరు మారు మోగిపోయిన విషయం తెలిసిందే.  ఈ మూవీ తరువాత ఎన్ని పాన్ ఇండియా సినిమాలు వచ్చినా.. బాహుబలి పేరు మాత్రం చరిత్రలో అలా నిలిచిపోతుంది.

## వెట్రిమారన్ 'వాడివాసల్' నుంచి తప్పుకున్న సూర్య?



రెట్రో సినిమాతో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చాడు నటుడు సూర్య. భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు సూర్య. ఆయన నటిస్తున్న చిత్రాలలో ఆర్జే బాలాజీ చిత్రంతో పాటు వెట్రిమారన్ వాడివాసల్, వెంకీ అట్లూరి చిత్రాలు ఉన్నాయి. సూర్య కెరీర్‌లో 45 సినిమాగా వస్తున్న ఆర్జే బాలజీ చిత్రం అటు మైథాలాజీతో పాటు యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తుంది. ఇదే కాకుండా వెంకీ అట్లూరితో తన 46వ సినిమా చేస్తున్నాడు సూర్య. ఇదిలావుంటే వెట్రిమారన్ దర్శకత్వంలో వాడివాసల్ అనే సినిమా కూడా సైన్ చేశాడు సూర్య. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి సూర్య తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజా వార్తల ప్రకారం వెట్రిమారాన్ తన తర్వాతి ప్రాజెక్ట్ శింబుతో చేయబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఇది వాడివాసల్ సినిమానా లేదా కొత్త ప్రాజెక్టా అనేది తెలియాల్సి ఉంది. అయితే, శింబు కూడా ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నారు. ఇప్పటికే కమల్ హాసన్ థగ్‌లైఫ్‌లో నటించిన శింబు ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్‌లను ఒకే చేశాడు. ఇందులో డ్రాగన్ దర్శకుడు అశ్వత్ మారిముత్తుతో ఒక సినిమా కాగా.. దేశింగు పెరియసామి, రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో సినిమాలు చేయనున్నాడు. మరోవైపు వాడివాసల్ ఆగిపోయిందా.. లేదా వాయిదా పడిందా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. 'వాడివాసల్' ప్రాజెక్ట్ చాలా కాలంగా ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. జల్లికట్టు నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొనగా.. దీనికోసం సూర్య జల్లికట్టు శిక్షణ కూడా తీసుకున్నాడు. ఈ సినిమాను వీ క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్ థాను నిర్మించనున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332